# అపొస్తలుల కార్యములు

మూడవ పాఠము

## ముఖ్య అంశాలు

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాఠశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక


ఉపోద్ఘాతము ........ 1

పరిశుద్ధాత్మ ........ 2

పెంతెకొస్తు ముందు ........ 2

సమయము ........ 2

ఉద్దేశము ........ 4

పెంతెకొస్తు దినము ........ 5

ప్రాముఖ్యత ........ 6

భాషలు ........ 7

ఫలితాలు ........ 10

పెంతెకొస్తు తరువాత ........ 11

సమరయ ........ 11

కైసరియ ........ 12

ఎఫెసీ ........ 13

అపొస్తలులు ........ 15

ప్రత్యేకమైన ........ 16

అవసరతలు ........ 16

మూలాధారమైన సమయం ........ 17

అధికారికమైన ........ 18

పని ........ 18

ఆశీర్వాదము ........ 19

అద్భుతాలు ........ 20

ప్రత్యక్షత ........ 21

వివిధ మార్గాలు ........ 21

పద్ధతులు ........ 22

సందర్భాలు ........ 24

సంఘము ........ 25

అవసరత ........ 25

భౌతిక పరిమితులు ........ 26

తాత్కాలిక పరిమితులు ........ 26

సిద్ధపరచుట ........ 27

బోధన ........ 27

అధికారులు ........ 28

శ్రమలు ........ 31

ముగింపు ........ 32





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# అపొస్తలుల కార్యములు

**మూడవ పాఠము**

ముఖ్య అంశాలు

## ఉపోద్ఘాతము

చిన్న పిల్లలను కలిగియున్న తల్లిదండ్రులు తమ హెచ్చరికలను అనేకసార్లు పునరావృతం చేస్తారని వారి చుట్టూ ఉన్న ఎవరికైన తెలుసు. తల్లిదండ్రులు తమ పిల్లలను పరిపక్వతలోనికి మరియు ఫలవంతమైన జీవితాలలోనికి నడిపించుటకు వారు అవే ఆలోచనలను పునరుద్ఘటించాలి.

అదే విధంగా, మనము అపొస్తలుల కార్యములను చదువునప్పుడు, లూకా కొన్ని అంశాలను అనేకసార్లు చెప్పాడని వెంటనే అర్థమౌతుంది. ఈ పునరవృత్త ఉద్దేశాలు ఆయన పుస్తకమంతటా ఉన్నాయి మరియు లూకా బోధనను అర్థం చేసుకోవడానికి ముఖ్యమైన కారకాలుగా ఉన్నాయి. కాబట్టి, అపొస్తలుల కార్యముల ప్రాముఖ్యతను గ్రహించాలనుకుంటే, పునరావృత్తం చేయబడిన ఈ అంశాలను జాగ్రత్తగా పరిశీలన చేయాలి.

అపొస్తలుల కార్యములు అను మన పాఠ్యక్రమములో ఇది మూడవ పాఠము, మరియు దీనికి మనము "ముఖ్య అంశాలు" అనే పేరు పెట్టాము. ఈ పాఠంలో, ఆదిమ సంఘములో దేవుని రాజ్య సువార్త నిరావరోధముగా కొనసాగించబడిన విధానమును బయలుపరచుచుండగా పదే పదే లూకా ప్రస్తావించిన మూడు ప్రధానమైన అంశాలను పరిశీలన చేద్దాము.

మునుపటి పాఠంలో, సువార్త సందేశము యొక్క శక్తివంతమైన ప్రభావమును గూర్చి చారిత్రిక కథనమును వ్రాశాడు అని చెప్పుచూ అపొస్తలుల కార్యములు యెడల లూకా ఉద్దేశమును మనము సంగ్రహించాము. మనము చూచినట్లుగా, పరిశుద్ధాత్మ ద్వారా క్రీస్తు పరిచర్య కొనసాగింపుకు విశ్వసనీయ సాక్ష్యముగా లూకా చారిత్రిక వాస్తవాలను నమోదు చేశాడు. ఈ ప్రధాన ఆలోచనను ఉదాహరించుటకు మరియు దీనికి అనుగుణంగా ఉండుటకు లూకా ఉపయోగించిన కొన్ని ముఖ్య అంశాలను పరిశీలన చేస్తూ ఈ ఉద్దేశమును మరింత క్షుణ్ణంగా అన్వేషించుదము.

అపొస్తలుల కార్యములు ఆరంభములో పరిచయము చేయబడి దాని యొక్క అధ్యాయములలో అభివృద్ధి చేయబడిన మూడు ముఖ్య అంశాలను మనము పరిశీలన చేద్దాము. మొదటిగా, క్రీస్తు రాజ్య విస్తరణకై సంఘమును బలపరచిన పరిశుద్ధాత్మ అను అంశమును చూద్దాము. రెండవదిగా, క్రీస్తుకు సాక్ష్యముగా ఉండుటకు పిలువబడిన మరియు క్రీస్తు సంఘమును నడిపించుటకు మరియు పరిచర్య చేయడానికి అధికారము పొందిన అపొస్తలుల మీద దృష్టి పెడదాము. మరియు మూడవదిగా, సువార్త వ్యాప్తి మరియు రాజ్య విస్తరణ చరిత్రయంతటా కొనసాగుతాయని నిర్ధారించుటకు అపొస్తలులు స్థాపించిన సంఘము అను అంశమును పరిశీలన చేద్దాము. పరిశుద్ధాత్మను మరియు అపొస్తలుల కార్యములలో ఆయన పాత్రను మొదటిగా పరిశీలన చేద్దాము.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు, మరియుఅనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

# పరిశుద్ధాత్మ

అపొస్తలుల కార్యములు పరిశుద్ధాత్మ యొక్క గొప్ప వేదాంతమును ప్రస్తుతిస్తుంది. రూపాంతర జీవము గడపుటకు మరియు ప్రపంచములో సువార్త ప్రకటించుటకు సంఘమును బలపరచేవానిగా ఇది ఆయనను వివరిస్తుంది. అపొస్తలుల యొక్క మరియు ఇతర ఆదిమ సంఘ నాయకుల యొక్క పరిచర్యను ధృవీకరించుటకు ఆయన అనేక సూచనలు మరియు అద్భుత కార్యములు చేశాడు అని ఇది నివేదిస్తుంది. వ్యతిరేకతను మరియు హింసను ఎదురర్కొనుచున్న క్రైస్తవులకు ఆయన గొప్ప ధైర్యమునిచ్చాడు అని సాక్ష్యమిస్తుంది. సంక్షిప్తంగా, అపొస్తలుల కార్యములు పరిశుద్ధాత్మను సువార్త విస్తరణ మరియు రాజ్య వ్యాప్తి కొరకు శక్తినిచ్చేవానిగాను మరియు ప్రజలకు దైవిక జీవము అనుగ్రహించేవానిగాను వివరిస్తుంది.

అపొస్తలుల కార్యములలో ఆత్మ వివిధ మార్గాలలో పనిచేసినప్పటికీ, మూడు కాలములలో సంఘము మీద ఆయన చూపిన ప్రభావమును మాత్రమే ఉద్ఘాటించుదాము. మొదటిగా, అపొస్తలుల కార్యములలో పెంతెకొస్తు దినమునకు ముందున్న ఆత్మను చూద్దాము. రెండవదిగా, పెంతెకొస్తను దినమందు యెరూషలేములో ఆత్మ కుమ్మరింపును పరిశీలన చేద్దాము. మరియు మూడవదిగా, పెంతెకొస్తు తరువాత ఆత్మ కార్యములను పరిశీలన చేద్దాము. పెంతెకొస్తు ముందున్న ఆత్మను గూర్చి అపొస్తలుల కార్యములు ఏమి వివరిస్తుందో మొదటిగా చూద్దాము.

## పెంతెకొస్తు ముందు

అపొస్తలుల కార్యములు 1:3-11లో, యేసు ఆయన పునరుత్థానము మరియు ఆరోహణముకు మధ్య నలభై దినములు, అపొస్తలులకు బోధించుచూ గడిపాడు అని లూకా నివేదించాడు. అపొస్తలుల కార్యములు 1:1లోమనము చదువునట్లుగా:

> [యేసు] నలువది దినములవరకు వారి కగపడుచు, దేవుని రాజ్య విషయములనుగూర్చి బోధించాడు (అపొస్తలుల కార్యములు 1:3).

మనము చూడబోవుచున్నట్లుగా, రాజ్యమును గూర్చిన యేసు బోధనలో ఒక క్లిష్టమైన విషయమేమంటే ఒక ప్రత్యేకమైన రీతిలో పరిశుద్ధాత్మ అపొస్తలుల వద్దకు త్వరగా వస్తాడు.

పెంతెకొస్తు ముందు పరిశుద్ధాత్మను గూర్చి యేసు బోధనను రెండు కోణములలో పరిశీలన చేద్దాము. మొదటిగా, పరిశుద్ధాత్మ వచ్చు సమయమును చూద్దాము. మరియు రెండవదిగా, ఆయన వచ్చు ఉద్దేశమును చూద్దాము. పరిశుద్ధాత్మ ఆగమన సమయమును గూర్చిన యేసు బోధనను మొదటిగా చూద్దాము.

### సమయము

అపొస్తలుల కార్యములు 1:4-8లోని యేసు మాటలను వినండి:

> "మీరు యెరూషలేమునుండి వెళ్లక, నావలన వినిన తండ్రియొక్క వాగ్దానముకొరకు కనిపెట్టుడి ... కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను." ప్రభువా, యీ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా? అని [అపొస్తలులు] ఆయనను అడుగగా ఆయన - "కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు; వాటిని తెలిసికొనుట మీ పనికాదు. అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురని" వారితో చెప్పెను (అపొస్తలుల కార్యములు 1:4-8).

రాబోవు ఆత్మ బాప్తిస్మము గూర్చి యేసు ప్రకటించినప్పుడు, ఇశ్రాయేలుకు రాజ్యమును మరలా అనుగ్రహించెదవా అని అపొస్తలులు యేసును అడిగిన విధానమును గమనించండి. ఇశ్రాయేలునకు రాజ్యము మరల అనుగ్రహించుట అను వ్యక్తీకరణము ఆధునిక పాఠకులకు తెలియదు, కాబట్టి దానిని వివరించడానికి మనము కొంత సమయం కేటాయించాలి.

ఇశ్రాయేలు మరియు యూదా రాజ్యముల పాపము బహు గొప్పది గనుక దేవుడు వారిని వాగ్దాన దేశము నుండి బహిష్కరించి అన్య రాజుల చేతికి అప్పగిస్తాడని పాత నిబంధన ప్రవక్తలు ప్రవచించారు. పాత నిబంధన ప్రవచనాలను ఆధారము చేసికొని, తన ప్రజల పాపములను క్షమించి, వారిని వాగ్దాన దేశముకు తిరిగి రప్పించి, వారిని పాలించడానికి దేవుడు తరువాత మెస్సీయను పంపుతాడు అని యూదులు విశ్వసించారు. దావీదు వంశస్థునిగా, మెస్సీయ ఇశ్రాయేలు మరియు యూదా రాజ్యాలకు రాజుగా ఉంటాడు, వాగ్దాన దేశమును భూమిపై దేవుని రాజ్యముకు కేంద్రముగా మార్చుతాడు, అక్కడ దేవుని ప్రజలు నిత్యమైన ఆశీర్వాద జీవితమును పొందుతారు. మొదటి శతాబ్దము నాటికి, ఇశ్రాయేలు రాజ్యము వందల సంవత్సరాలుగా తీర్పును అనుభవించింది, మరియు ఇశ్రాయేలు రాజ్యమును పునరుద్ధరించడానికి రాచరిక మెస్సీయ కొరకు ఎదురుచూసింది. కాబట్టి, యేసు పరలోకముకు ఆరోహణమౌతాడని అపొస్తలులు తెలుసుకున్నప్పుడు, ఆయన వెళ్లే ముందు ఈ పాత నిబంధన ప్రవచనాలను నెరవేర్చుతాడని వారు ఆశించారు. ఇందుమూలముగానే వారు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా అని అడిగారు. ఏదేమైనా, ఇశ్రాయేలుకు రాచరిక రాజ్యమును అకస్మాత్తుగా తిరిగి అనుగ్రహించు ఈ సుప్రసిద్ధ నిరీక్షణ తప్పుదారి పట్టించేదిగా ఉందని మరియు సువార్త భూదిగంతములవరకు వ్యాపించుట మరియు క్రీస్తు మహిమతో తిరిగి వచ్చుట దేవుడు పాత నిబంధన ప్రవచనమును నెరవేర్చు విధానము అని యేసు బోధించాడు.

అయితే, పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరను యేసు ప్రకటనకు ప్రతిస్పందనగా రాజ్యమును మరల అనుగ్రహించుటను గూర్చి అపొస్తలులు ఎందుకు అడిగారు? మంచిది, మరోసారి, అపొస్తలులు పాత నిబంధన ప్రవచనము గూర్చి ఆలోచన చేస్తున్నారు. అనేక వాక్యభాగాలలో, తీర్పు ముగించబడిన తరువాత, మునుపెన్నడూ లేని విధంగా దేవుడు తన ఆత్మను కుమ్మరిస్తాడు అని పాత నిబంధన ప్రవచనాలు ప్రవచించాయి.

యెషయా 44:3-4లో ప్రవక్తయైన యెషయా ఆత్మను గూర్చి ఏమి చెప్పాడో వినండి:



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

> నేను దప్పిగలవానిమీద నీళ్లను ఎండిన భూమిమీద ప్రవాహజలములను కుమ్మరించెదను నీ సంతతిమీద నా ఆత్మను కుమ్మరించెదను నీకు పుట్టినవారిని నేనాశీర్వదించెదను. నీటికాలువలయొద్ద నాటబడిన నిరవంజిచెట్లు గడ్డిలో ఎదుగునట్లు వారు ఎదుగుదురు (యెషయా 44:3-4).

ఇక్కడ యెషయా దేవుడు భూమిమీద తన ఆత్మను కుమ్మరిస్తాడు అని చెప్పుచూ పునరుద్ధరణను గూర్చి మాట్లాడాడు.

మెస్సీయ రాకకు మునుపు పాపం, అవినీతి మరియు మరణపు యుగము అని రబ్బీలు పిలచుచున్న యుగములో ఇశ్రాయేలు నివసిస్తుంది అని పాత నిబంధన ప్రవక్తలు ప్రకటించారు. మరియు మెస్సీయ వచ్చినప్పుడు, రబ్బీలు రాబోయే యుగము అని పిలచే క్రొత్త యుగములోకి ఆయన ప్రవేశిస్తాడు అని, ఈ యుగములో దేవుని శత్రువులకు తీర్పుతీర్చబడుతుంది, మరియు ఆయన ప్రజలు తుదకు తిరిగి మార్చలేని విధంగా ఆశీర్వదించబడతారు అని వారు ప్రకటించారు. ఈ ప్రక్రియ ఎంత కాలం పడుతుందో పాత నిబంధన ప్రవక్తలు చెప్పలేదు, కాని ఇది ఒకేసారి జరుగుతుందని మాత్రం అనేకమంది రబ్బీలు ఆశించారు.

ఈ అభిప్రాయముకు విరుద్ధంగా, దేవుని రాజ్యము రాజ్యాలన్నిటనూ వ్యాపించుచుండగా కాలక్రమేణా బయలుపరచబడుతుందని యేసు వివరించాడు. ఒకేసారి రాకుండ, మహిమాన్వితమైన దేవుని రాజ్యము దశల వారీగా వస్తుంది. రానున్న యుగము యేసు భూలోక పరిచర్యలో ఆరంభమౌతుంది. రాజ్యము సువార్త పరిచర్య ద్వారా వ్యాప్తిచెందుతుండగా, పరలోకములో క్రీస్తు పాలనలో ఇది కొనసాగుతుంది. మరియు యేసు భవిష్యత్తులో తిరిగి వచ్చునప్పుడు, ఈ పాపపు యుగము సంపూర్ణంగా ముగుస్తుంది, మరియు సార్వత్రిక, మెస్సీయత్వ రాజ్యము దాని సంపూర్ణతకు వస్తుంది.

రానున్న రాజ్యముపై ఈ దృక్పథము యేసు అపొస్తలుల యెడల ఆ విధముగా ఎందుకు స్పందించాడో వివరిస్తుంది. పరిశుద్ధాత్మ సంఘము మీద కుమ్మరించబడబోవుచున్నాడు, కాని అన్ని విషయాల యొక్క ముగింపు సమీపముగా ఉన్నది అని కాదు దీని అర్థం. యేసు రాజ్యమును ఆరంభించాడు, మరియు సంఘము ఆయన రాకడకు ముందు పాపపు ప్రపంచములో జీవించుట కొనసాగించుచుండగా ఆత్మ ఆశీర్వాదము దానిని బలపరుస్తుంది.

పరిశుద్ధాత్మ రాకడ సమయమును మనస్సులో ఉంచుకొని, ఆయన రాక యొక్క ఉద్దేశమును చూద్దాము.

## ఉద్దేశము

అపొస్తలుల కార్యములు 1:8లో అపొస్తలులతో యేసు మాట్లాడిన మాటలను మరోసారి వినండి:

> అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను (అపొస్తలుల కార్యములు 1:8).

ఈ మాటలలో, ఆత్మ బాప్తిస్మము గూర్చి నూతన మార్గాలలో ఆలోచన చేయుటకు అపొస్తలులను పురికొల్పాడు. రాజ్యపు చివరి స్థాయిలో ప్రవేశించుటకు బదులుగా, అపొస్తలులు క్రీస్తు యొక్క దైవిక మరియు నమ్మకమైన సాక్షులుగా ఉండునట్లు వారిని బలపరచుటకు ఆత్మ కుమ్మరించబడాలి. ఆత్మ పరిచర్య యొక్క రెండు కోణాలను పరిశీలన చేస్తూ యేసు చెప్పిన దానిని బయలుపరచుదాము: శక్తివంతమైన మరియు దైవికమైన సాక్షులు.

మొదటిగా, శిష్యులు ఆత్మ బాప్తిస్మము ద్వారా శక్తి పొందుతారు అని యేసు చెప్పాడు. పాత నిబంధనలో శక్తితో ఆత్మ యొక్క అనుసంధానం సాధారణమైనది, దీనిని తరచుగా “దేవుని ఆత్మ” అనే వ్యక్తీకరణం ద్వారా సూచిస్తారు, ఇది హెబ్రీ పదమైన *రుఆఖ్ ఎలోహీం*ను అనువదిస్తుంది. ఈ హెబ్రీ వ్యక్తీకరణము దేవుని నుండి వెలువడు శక్తివంతమైన గాలి లేదా బలవంతమైన శక్తిని సూచిస్తుంది. పాత నిబంధనలో, దేవుని చిత్తాన్ని నెరవేర్చడానికి దేవుని ఆత్మ ప్రపంచములో శక్తివంతంగా పనిచేశాడు.

పరిశుద్ధాత్మ యొక్క శక్తి ప్రజల జీవితాలలో నాటకీయ మార్గాలలో కూడా పనిచేస్తుంది. ఉదాహరణకు, న్యాయాధిపతులు 14-15లో దేవుని ఆత్మ సంసోను మీదకు వచ్చునప్పుడు, సంసోను ఫిలిష్తీయుల మీద ఇశ్రాయేలుకు గొప్ప విజయాలు కలిగించే అద్భుతమైన భౌతిక విందులు జరిగించాడు.

ఆత్మ శక్తితో నింపడం మాత్రమే గాక, శిష్యులను దైవికమైన సాక్షులుగా చేస్తాడని యేసు చెప్పాడు. ఈ అనుసంధానం కూడా పాత నిబంధన గ్రంథమును ప్రతిబింబిస్తుంది. అనేక సందర్భాలలో, దేవుని ప్రజలు ఆయన పక్షమున మాట్లాడుటకు ఆత్మ వారికి శక్తినిచ్చాడు. ఉదాహరణకు, మీకా 3:8లోని మాటలు వినండి:

> నేనైతే, యెహోవా ఆత్మావేశముచేత బలముతోను శక్తితోను
> నింపబడినవాడనైయున్నాను (మీకా 3:8).

ఈ వాక్యభాగములో, మీకా అబద్ధ ప్రవక్తల చేత వ్యతిరేకించబడినను సత్యమును మాట్లాడునట్లు ఆత్మ ఆయనను ధైర్యపరచాడని ఆయన వివరించాడు.

కాబట్టి, అపొస్తలులు యేసుకు సాక్షులుగా ఉండునట్లు శక్తినిచ్చుటకు పరిశుద్ధాత్మతో బాప్తిస్మము పొందుతారని ఆయన చెప్పినప్పుడు, పాత నిబంధన గ్రంథములో ఆత్మ ఇతరుల ద్వారా కార్యము చేసినట్లే వీరిలో కూడా చేస్తాడు అని ఆయన సూచించాడు. అపొస్తలుల సందేశ సత్యమును ధృవీకరించుటకు పరిశుద్ధాత్ముడు అద్భుతకార్యములను కూడా జరిగిస్తాడు, మరియు వారిని కించపరిచే వారితో మాట్లాడుటకు వారికి మాటల ననుగ్రహిస్తాడు. మరియు వాస్తవానికి, ఈ ఆత్మ కార్యాలు అపొస్తలుల కార్యములలో పదే పదే కనిపిస్తాయి.

ఇప్పటివరకు, పెంతెకొస్తు ముందున్న పరిశుద్ధాత్మను గూర్చి లూకా పరిచయం చేసిన కొన్ని విషయాలను మనము చూచాము, గనుక ఇప్పుడు యెరూషలేములో సంఘము కూడుకొనియుండగా పెంతెకొస్తు దినమందు ఆత్మ కుమ్మరింపును పరిశీలన చేద్దాము.

## పెంతెకొస్తు దినము

అపొస్తలుల కార్యములు 2:1-4 సంఘము మీద పరిశుద్ధాత్మ కుమ్మరింపును గూర్చిన ఈ కథనము ఉంది.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

> పెంతెకొస్తను పండుగదినము వచ్చినప్పుడు అందరు ఒకచోట కూడియుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొకధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్నిజ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్శక్తి అనుగ్రహించినకొలది అన్యభాషలతో మాటలాడసాగిరి (అపొస్తలుల కార్యములు 2:1-4).

ఈ సంఘటన యొక్క ప్రాముఖ్యతను వివరించుటకు, మూడు ప్రధాన విషయాలను చూద్దాము. మొదటిగా, పెంతెకొస్తు ప్రాముఖ్యతను చూద్దాము. రెండవదిగా, భాషలలో మాట్లాడు దృగ్విషయాన్ని చూద్దాము. మరియు మూడవదిగా, ఈ సంఘటనల ఫలితాలను చూద్దాము. పెంతెకొస్తు ప్రాముఖ్యతను మొదటిగా చూద్దాము.

## ప్రాముఖ్యత

పెంతెకొస్తు ఇశ్రాయేలు యొక్క పవిత్ర క్యాలెండరులో పస్కా పండుగకు దగ్గరగా ఉన్న వేడుక. నిర్గమకాండము 12 మరియు లేవీయకాండము 23 ప్రకారం, పస్కా పండుగ ఇశ్రాయేలు ఐగుప్తు నుండి తమ విమోచనను జ్ఞాపకము చేసుకొనే పండుగ. దేవుడు ఐగుప్తీయుల జ్యేష్ఠులను సంహరించి నమ్మకమైన ఇశ్రాయేలీయుల గృహములను దాటిపోయిన, చివరి తెగులు రాత్రిని ఇది జ్ఞాపకము చేస్తుంది. దేవుడు ఐగుప్తు బానిసత్వము నుండి వారిని విడిపించిన విధానమును పస్కా పండుగ యూదులకు జ్ఞాపకము చేస్తుంది.

పస్కా పండుగ తరువాత 50 రోజులకు కోతకాలము ఆరంభములో పెంతెకొస్తు జరుగుతుంది. వాస్తవంగా ఇది వాగ్దాన దేశములో దేవుని అనుగ్రహమును జరుపుకుంటుంది. ఈ సమయములో, ఇశ్రాయేలీయులు ఆ సంవత్సరము కోయుటకు ఆశించిన పంటలన్నిటిలో మొదటి ఫలమును కృతజ్ఞతగా అర్పించేవారు.

దీనితో పాటు, క్రొత్త నిబంధన కాలము నాటికి, పెంతెకొస్తు వేడుక సమయములోనే దేవుని ధర్మశాస్త్రము మోషేకు ఇవ్వబడుటను కూడా యూదులు జ్ఞాపకం చేసుకున్నారు. ఈ సమయములో పరిశుద్ధాత్మ కుమ్మరింపు కూడా ఆదిమ సంఘముకు ప్రాముఖ్యమే ఎందుకంటే ప్రవక్తయైన యిర్మీయా ద్వారా ప్రకటించబడిన నిరీక్షణను ఇది వారికి జ్ఞాపకం చేస్తుంది.

యిర్మీయా 31:31-33లో ప్రవక్త వ్రాసిన మాటలను వినండి:

> "ఇదిగో నేను ఇశ్రాయేలువారితోను యూదావారి తోను క్రొత్త నిబంధన చేయు "దినములు వచ్చుచున్నవి"; ఇదే యెహోవా వాక్కు... వారి మనస్సులలో నా ధర్మవిధి ఉంచెదను, వారి హృదయముమీద దాని వ్రాసెదను. నేను వారికి దేవుడనై యుందును వారు నాకు జనులగుదురు" (యిర్మీయా 31:31-33).

హృదయము మీద ధర్మవిధి వ్రాయుట పాత నిబంధనలో వాగ్దానము చేయబడిన మరియు క్రొత్త నిబంధనలో నెరవేర్చబడిన దేవుని ఆత్మ యొక్క పని.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ పాత నిబంధన నేపథ్యము దృష్టిలో, అపొస్తలుల కార్యములు 2లో పెంతెకొస్తను దినమందు ఆత్మ కుమ్మరింపు క్రైస్తవ సంఘముకు చాలా ప్రాముఖ్యమైనది. సిలువ మీద యేసు బలియాగము పస్కా పండుగ సమయములోనే జరిగింది. ఆయన చివరి పస్కా బలిపశువుగా మృతి నొందాడు, దేవుని ప్రజలకు పాపపు బానిసత్వము మరియు మరణము నుండి శాశ్వత విమోచనను కలిగించాడు.

1 కొరింథీ 5:7లో పౌలు చెప్పినట్లుగా:

> క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను ( 1 కొరింథీ. 5:7).

ఈ వెలుగులో, పెంతెకొస్తు దినమందు ఆత్మ కుమ్మరించబడుట ఆశ్చర్యం కాదు. పెంతెకొస్తను దినము కోత యొక్క గొప్పదనము మీదికి మన దృష్టిని మళ్లిస్తున్నట్లే, ఆత్మ కుమ్మరింపు శాశ్వత రక్షణ యొక్క పంటలో ప్రథమఫలముల మీదికి దృష్టి మళ్ళిస్తుంది. మొదటి క్రైస్తవ పెంతెకొస్తు దినమందు ఆత్మ కుమ్మరింపు, సంఘ హృదయము మీద కూడా ధర్మవిధి వ్రాయబడిందని, ధైర్యమైన సాక్షులుగా ఉండుటకు దానిని సిద్ధము చేసింది అని సూచిస్తుంది. రోమా 8:23లో పౌలు వ్రాసినట్లుగా, క్రైస్తవులు

> ... ఆత్మయొక్క ప్రథమ ఫలముల నొందియున్నారు (రోమా. 8:23).

లూకా ఆత్మ కుమ్మరింపును గూర్చి తన కథనము వ్రాసినప్పుడు, ఏమి జరిగిందో దాని యొక్క గొప్ప ప్రాముఖ్యతను సూచించడానికి పెంతెకొస్తుతో ఉన్న అనుసంధానమును ఉద్ఘాటించాడు. ఇది సాధారణమైన సంఘటన కాదు; ఇది అనేక అద్భుతకార్యములలో ఒకటి కాదు. పెంతెకొస్తు దినమందు ఆత్మవరము రక్షణ పంటను ఆరంభించింది మరియు దేవుని మెస్సీయత్వ రాజ్యమును స్థాపించడానికి దేవుని ప్రజల హృదయాలలో పునరుద్ధరణ కలిగించింది.

ఇప్పటివరకు పెంతెకొస్తు ప్రాముఖ్యతను ఆత్మ కుమ్మరింపు సమయంగా మనం అర్థం చేసుకున్నాము గనుక, పరిశుద్ధాత్మ ప్రసన్నతను బయలుపరచు భాషలను ఇప్పుడు పరిశీలన చేద్దాము.

### భాషలు

అపొస్తలుల కార్యములు 2లో, పెంతెకొస్తను దినమందు సంఘము మీద దేవుని ఆత్మ కుమ్మరించబడినప్పుడు అపొస్తలులు మరియు ఇతర విశ్వాసులు బాషలలో మాట్లాడారు అని లూకా నివేదించాడు. దురదృష్టవశాత్తూ, భాషలు మాట్లాడే వరమును గూర్చి సంఘములో బహు ఆందోళన కలిగింది. కాబట్టి, రెండు ప్రశ్నలను చర్చించడానికి మనం కొంత సమయం కేటాయించాలి. మొదటిగా, భాషల వరము అనగా ఏమి? మరియు రెండవదిగా, దేవుడు ఈ వరము ఎందుకు ఇచ్చాడు?

ఆధునిక సంఘములో, వివిధ క్రైస్తవులు భాషల వరమును వివిధ రకాలుగా అర్థం చేసుకున్నారు. భాషల వరము అనేది మాట్లాడుట కంటే వినుటకు సంబంధించిన అద్భుతము అని కొందరు వాదించారు. ఈ దృక్కోణంలో, అపొస్తలులు పరవశులై మాట్లాడారు, ఆ మాటలను పాఠకులు తమ సొంత భాషలలో అర్థం చేసుకోడానికి ఆత్మ వారిని బలపరచాడు.

అయితే లూకా యొక్క వర్ణనలో కనీసం రెండు అంశాలు ఈ అద్భుతము మాట్లడుటను గూర్చినది అని స్పష్టం చేశాయి, ఇది ఆదిమ క్రైస్తవులు ఎన్నడూ నేర్చుకొనని మానవ భాషలో మాట్లాడుట.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రప్రథమంగా, మాట్లాడేవారు అన్యభాషలలో మాట్లాడుటకు పరిశుద్ధాత్మ శక్తినిచ్చాడు అని లూకా స్పష్టంగా వ్రాశాడు. అపొస్తలుల కార్యములు 2:4లో మనము చదువునట్లుగా:

> అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్‌శక్తి అనుగ్రహించినకొలది అన్యభాషలతో మాటలాడసాగిరి (అపొస్తలుల కార్యములు 2:4).

పరిశుద్ధాత్మ పాఠకులను అద్భుతమైన వినికిడి శక్తితో నింపడము గూర్చి లూకా ప్రస్తావించలేదు. రెండవదిగా, "భాషలు" అను పదము గ్రీకు నామవాచకమైన గ్లోస్సాను అనువదిస్తుంది. క్రొత్త నిబంధన మరియు ఇతర గ్రీకు సాహిత్యములో, ఈ పదము సాధారణమైన మానవ భాషలను సూచిస్తుంది. మరియు ఈ సందర్భములో ఇది వేరొక అర్థమిస్తుంది అని అనుమానించుటకు నిజమైన కారణమేమీ లేదు. కాబట్టి, పెంతెకొస్తను దినమందు భాషల అద్భుతము నేర్చుకొనని మానవ భాషలు మాట్లాడుటకు అతీంద్రియ శక్తిననుగ్రహించిందని మనము నిశ్చయత కలిగియుండవచ్చు.

అయితే పరిశుద్ధాత్మ ఆయన ఉనికిని ఈ పత్యేకమైన రీతిలో ఎందుకు వ్యక్తపరచుకున్నాడు? ఆ దినమందు భాషల ప్రాముఖ్యత ఏమిటి? అపొస్తలుల కార్యములు 2:16-21లో పేతురు వివరణ వినండి:

> యోవేలు ప్రవక్త ద్వారా చెప్పబడిన సంగతి యిదే, ఏమనగా "అంత్య దినములయందు నేను మనుష్యులందరిమీద నా ఆత్మను కుమ్మరించెదను. మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచించెదరు మీ యౌవనులకు దర్శనములు కలుగును, మీ వృద్ధులు కలలు కందురు. ప్రభువు ప్రత్యక్షమగు ఆ మహాదినము రాకమునుపు ఆ దినములలో నా దాసులమీదను నా దాసురాండ్ర మీదను నా ఆత్మను కుమ్మరించెదను గనుక వారు ప్రవచించెదరు.... అప్పుడు ప్రభువు నామమునుబట్టి ప్రార్థనచేయు వారందరును రక్షణపొందుదురు" (అపొస్తలుల కార్యములు 2:16-21).

ఈ వాక్యభాగములో, పెంతెకొస్తను దినమందు అన్యభాషలతో సహా ఏమి జరుగుతుందో వివరించుటకు పేతురు యోవేలు 2:28-32ను ఉల్లేఖించాడు.

ఆసక్తికరంగా, పేతురు యోవేలు మాటలను ఉన్నది ఉనట్లుగా ఉల్లేఖించలేదు. హెబ్రీ బైబిలులో మరియు సెప్టుజెంట్ లో, "అటు తరువాత దేవుడు చెబుతున్నాడు, మనుష్యులందరిమీద నా ఆత్మను కుమ్మరించెదను" అను యోవేలు మాటలతో ఆరంభమౌతాయి. అయితే పేతురు యోవేలు 2:28ని మార్చుతూ "అంత్య దినములయందు" అని చెప్పాడు. యోవేలు మాటలలో పేతురు చేసిన మార్పు, పెంతెకొస్తు దినమందు జరిగిన సంఘటనలు అంత్యదినములలో, చివరి దినాలలో భాగముగా ఉన్నాయని ఆయన విశ్వసించాడు అని సూచిస్తున్నాయి.

ఇప్పుడు, ఆత్మ కుమ్మరింపు అంత్య దినములలో జరుగుతుందను పేతురు నమ్మకముకు యోవేలు నుండి ఆయన ఉల్లేఖించిన ఇతర మాటలు మద్దతు ఇస్తున్నాయి. యోవేలు 2ను పేతురు ఉల్లేఖిస్తూ, ఆత్మ కుమ్మరింపు ప్రభువు యొక్క గొప్ప మరియు మహిమాన్వితమైన దినముకు ముందుగానే వస్తుందని సూచించాడు.

పాత నిబంధన అంతటా, ప్రభు దినము దేవుని తీర్పు దినము మరియు ఆశీర్వాద దినముగా ఉంది, మరియు పాత నిబంధనలోని అనేక సందర్భాలలో, ఇది దేవుడు తుదకు శత్రువులందరినీ నాశనము చేసి నమ్మకస్తులైన తన ప్రజలను ఆశీర్వదించడానికి వచ్చు దినమును సూచిస్తుంది.

కాబట్టి, ఆత్మ కుమ్మరింపును ప్రభువు యొక్క గొప్ప మరియు మహిమాన్వితమైన దినముగా పేతురు ప్రస్తుతించినప్పుడు, పెంతెకొస్తను దినమందు జరిగినది చరిత్రలో గొప్ప సంఘటన అని ఆయన చెబుతున్నాడు. అంత్య దినములలో ఒక అద్భుతముగా పెంతెకొస్తు దినమున ఆత్మ వచ్చాడు, ఇది దేవుని రాజ్యపు చివరి దశలను స్థాపించే మహిమకరమైన దైవిక జోక్య సమయము.

దురదృష్టవశాత్తూ, నేడు అనేకమంది క్రైస్తవులు ఆత్మ కుమ్మరింపు యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకొనుట లేదు. బదులుగా, అపొస్తలుల కార్యములు 2లోని సంఘటనలను ప్రతి క్రైస్తవుని యొక్క వ్యక్తిగత పవిత్రీకరణకు మాదిరిగా చూచుట క్రైస్తవులలో ఎక్కువైపోయింది. నిజమైన ఆత్మీయ క్రైస్తవులందరూ పెంతెకొస్తు దినమందు మరియు అపొస్తలుల కార్యములలోని ఇతర సందర్భాలలో జరిగిన ఆత్మ ప్రత్యక్షతను అనుభవిస్తారు అనే ఊహను మనం సృష్టిస్తున్నాము.

దీనిని గూర్చి ఈ విధంగా ఆలోచన చేయండి. దేవుని యొక్క అనేక గొప్ప మరియు అద్భుత కార్యాలు దేవుని రాజ్యమును ఆరంభించడానికి జరిగాయని క్రొత్త నిబంధన మనకు బోధిస్తుంది. క్రీస్తు మన పాపముల కొరకు మరణించాడు, తిరిగి లేచాడు, మరియు తండ్రియైన దేవుని కుడి పార్శ్వమునకు ఆరోహణమయ్యాడు. ఒక వ్యక్తి క్రీస్తునందు విశ్వాసములోకి వచ్చిన ప్రతిసారి, ఈ సంఘటనల యొక్క ప్రయోజనాలు ఆ వ్యక్తి జీవితముకు అనువర్తించబడతాయి. అయితే ఒక వ్యక్తి క్రీస్తునందు నూతన జీవము పొందిన ప్రతిసారి ఆయన మరణించి, తిరిగి లేచి, ఆరోహణమగుట లేదు.

అదే విధముగా, క్రొత్త నిబంధన ప్రకారం, పెంతెకొస్తు కూడా అన్ని- సమయాలకు - ఒకేసారి జరిగిన సంఘటనలలో ఒకటిగా ఉంది, దీని ద్వారా దేవుడు అంత్య దినాలను తీసుకువచ్చాడు. ఈ పాఠంలో తరువాత, అపొస్తలుల కార్యములలో ఆత్మ ప్రత్యేకమైన మార్గాలలో కుమ్మరింపబడిన ఇతర సందర్భాలలో కూడా ఇదే వాస్తవమని మనము చూస్తాము. క్రైస్తవ సంఘము యొక్క ఆరంభ దినాల నుండి, పరిశుద్ధాత్మ ప్రసన్నత సంఘముకు అనువర్తించబడి, పరిచర్య కొరకు మనలను బలపరుస్తుంది. విశ్వాసుల జీవితాలలో పరిశుద్ధాత్మ ప్రసన్నతను మనము ఎప్పుడూ ఆశించాలి, కాని పెంతెకొస్తు దినమందు చూచిన విధముగానే బయలుపరచబడుతుందని మనము ఆశించకూడదు. వాస్తవానికి, అపొస్తలుల కార్యములలోని ఇతర సందర్భాలలో ఆత్మ యొక్క ప్రత్యేక కుమ్మరింపులో కూడా, ఆత్మ యొక్క వ్యక్తీకరణములు ఒకే విధంగా లేవు. పెంతెకొస్తు దినమందు అగ్నిజ్వాలలవంటి నాలుకలు బలమైన గాలివంటి యొక ధ్వని, ప్రవచనావరము మరియు భాషలు, సాధారణమైన క్రైస్తవ అనుభవాలు కావు. అవి గొప్ప దైవిక ప్రత్యక్షత యొక్క ఫలితాలు, ఈ కార్యము ద్వారా ఆయన రాజ్యమును ఆరంభించాడు.

ఇప్పటివరకు మనము పెంతెకొస్తు యొక్క ప్రాముఖ్యతను మరియు పరిశుద్ధాత్మ కుమ్మరింపుతో పాటుగా ఉన్న భాషల అద్భుతమును చూశాము, గనుక ఆ దినమందు జరిగిన సంఘటనల ఫలితాలను ఇప్పుడు చూద్దాము.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

## ఫలితాలు

మీరు జ్ఞాపకం చేసుకొనుచున్నట్లుగా, అపొస్తలులు ఆయనకు దైవిక సాక్షులుగా ఉండుటకు శక్తినివ్వడానికి పరిశుద్ధాత్మ ఇవ్వబడెను అని యేసు చెప్పినట్లుగా ఈ పాఠంలో ముందే మనం చూశాము. కాబట్టి, పెంతెకొస్తు ఫలితాలను మనము చర్చించుకొనుచుండగా, అపొస్తలులకు పరిశుద్ధాత్ముడు ఏ విధముగా శక్తినిచ్చాడో మరియు సువార్త విస్తరణ కొరకు ఈ శక్తిని ఏ విధముగా ఉపయోగించాడో పరిశీలన చేద్దాము. పరిశుద్ధాత్ముడు పేతురుకు ఏ విధముగా శక్తినిచ్చాడో పరిశీలన చేస్తూ ఆరంభించుదము.

లూకా సువార్తను మనము పరిశీలిస్తున్నప్పుడు, పరిశుద్ధాత్ముడు రాక మునుపు, పేతురు ఎన్నడూ కూడా స్పష్టంగా ఆలోచన చేసే వాడు కాదని మనకు తెలుసు. ఆయన మోషేకు మరియు ఏలీయాకు పర్ణశాలలు కట్టించాలని ఆశించాడు గనుక రూపాంతర కొండమీద యేసు ఆయనను ఖండించాడు. ప్రభువు పట్టబడిన రాత్రి మూడు మారులు క్రీస్తును యెరుగనని చెప్పాడు. మరియు అపొస్తలుల కార్యములలో పేతురు పరిచర్య సమయములో కూడా, పేతురు ఉన్నత విద్యను కలిగినవాడు కాడని మరియు ఆకర్షణీయమైన విధముగా మాట్లాడే వ్యక్తి కాదని లూకా స్పష్టం చేశాడు. అపొస్తలుల కార్యములు 4:13లో లూకా మాట్లాడిన మాటలు వినండి:

> వారు పేతురు యోహానుల ధైర్యమును చూచినప్పుడు వారు విద్యలేని పామరులని గ్రహించి ఆశ్చర్యపడి, వారు యేసుతోకూడ ఉండినవారని గుర్తెరిగిరి (అపొస్తలుల కార్యములు 4:13).

పేతురు చిత్రమును చూస్తే, నిస్సందేహంగా పరిశుద్ధాత్ముడు ఆయను మార్చివేశాడు, మరియు పెంతెకొస్తను దినమందు అటువంటి శక్తివంతమైన మరియు విజయవంతమైన సువార్త సందేశమును అందించడానికి ఆయనకు సహాయపడ్డాడు అని అర్థమౌతుంది. ఆయన పెంతెకొస్తు దినమందు చేసిన ప్రసంగంలో, క్రైస్తవులు మత్తులైయున్నారని నేరము మోపిన వారిని పేతురు ఖండించాడు. నమ్మదగిన మార్గాలలో పాత నిబంధనను ఉల్లేఖిస్తూ, అనువదిస్తూ, మరియు అనువర్తిస్తూ యేసు ప్రవచించబడిన మెస్సీయ అని నిరూపించాడు. పేతురు మరియు ఇతర అపొస్తలుల ప్రకటనల యొక్క సత్యముకు సాక్ష్యంగా అద్భుతాలు చేయడానికి పరిశుద్ధాత్ముడు వారికి అధికారం ఇచ్చాడు. అపొస్తలుల కార్యములు 2:43లో మనము చదువునట్లుగా:

> అప్పుడు ప్రతివానికిని భయము కలిగెను. మరియు అనేక మహత్కార్యములును సూచకక్రియలును అపొస్తలుల ద్వారా జరిగెను (అపొస్తలుల కార్యములు 2:43).

ఈ సువార్త ప్రకటనకు సాక్షులుగా ఉండుటకు పేతురు మరియు ఇతర అపొస్తలులకు పరిశుద్ధాత్ముడు ఇచ్చిన గొప్ప శక్తి వెలుగులో చూస్తే, దేవుడు అపొస్తలుల సాక్ష్యమును ఆశీర్వదించాడని చెప్పుటలో ఆశ్చర్యం లేదు. అపొస్తలుల కార్యములు 2:41, 47లో వారి సాక్ష్యమును లూకా ఏ విధముగా వివరించాడో వినండి:

> అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి, ఆ దినమందు ఇంచుమించు మూడువేల మంది చేర్చబడిరి. . . మరియు ప్రభువు రక్షణ

> పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను (అపొస్తలుల కార్యములు 2:41, 47).

పెంతెకొస్తను దినమందు మూడువేల మంది చేర్చబడ్డారు! మరియు ఈ బాహ్య, సంఖ్యాపరమైన అభివృద్ధి పరిశుద్ధాత్మ శక్తి ద్వారా కలిగింది. అయితే సంఘ అభివృద్ధి కేవలం బాహ్య సంబంధమైనది మాత్రమే కాదు. ఆత్మ శక్తి ద్వారా అంతర్గత అభివృద్ధి కూడా కలిగింది. అపొస్తలుల కార్యములు 2:42-47లో లూకా మాట్లాడిన మాటలు వినండి:

> వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి .... తమ చరస్థిరాస్తులను అమ్మి, అందరికిని వారి వారి అక్కరకొలది పంచిపెట్టిరి. ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు, దేవుని స్తుతించుచు, ప్రజలందరివలన దయపొందినవారై ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి (అపొస్తలుల కార్యములు 2:42-47).

ఆరంభ క్రైస్తవులు అపొస్తలుల బోధనల ప్రకారం జీవిస్తూ, దేవునికి మరియు తోటి విశ్వాసులకు తమ్ముతాము అంకితం చేసుకొనుచుండగా సంఘము అంతర్గతంగా పెరిగింది. పెంతెకొస్తను దినమందు ఆత్మ కుమ్మరింపు ద్వారా కలిగిన ఫలితాలు సంఘము యొక్క ఆరంభ దినాలలో ఆశ్చర్యాన్ని కలిగించాయి.

పెంతెకొస్తు దినముకు ముందు మరియు పెంతెకొస్తు దినమందు పరిశుద్ధాత్ముని గూర్చి లూకా చేసిన చర్చను ఇప్పటివరకు మనము పరిశీలన చేశాము గనుక, పెంతెకొస్తు తరువాత, పరిశుద్ధాత్ముడు సువార్త పరిచర్యను బలపరచుట ఏ విధముగా కొనసాగించాడో చూచుటకు ఇప్పుడు సిద్ధముగా ఉన్నాము.

## పెంతెకొస్తు తరువాత

అపొస్తలుల కార్యములలో, పెంతెకొస్తు తరువాత ఆత్మ యొక్క అద్భుతమైన కార్యములను లూకా అనేకమార్లు జ్ఞాపకం చేసుకున్నాడు. ఉదాహరణకు, మూడు వాక్యభాగములను మనము పరిశీలన చేద్దాము. సమరయలో అనామధేయమైన నగరములో జరిగిన సంఘటనను మొదటిగా చూద్దాము. రెండవదిగా, కైసరియలో జరిగన సంఘటనను చూద్దాము. మరియు మూడవదిగా, ఎఫెసులో ఆత్మ ప్రత్యక్షతను చూద్దాము. యెరూషలేముకు ఉత్తరమున ఉన్న సమరయలో ఆత్మ పరిచర్యను చూస్తూ ఆరంభించుదము.

### సమరయ

అపొస్తలుల కార్యములు 8:14-17లో, ఆత్మ ఒక ప్రత్యేకమైన రీతిలో విశ్వాసుల మీదికి వచ్చిన మరొక సందర్భమును లూకా నివేదించాడు. అక్కడ లూకా ఏమి వ్రాశాడో వినండి:



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

> సమరయవారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూషలేములోని అపొస్తలులు విని, పేతురును యోహానును వారియొద్దకు పంపిరి. వీరు వచ్చి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారికొరకు ప్రార్థనచేసిరి. అంతకు ముందు వారిలో ఎవనిమీదను ఆయన దిగియుండలేదు, వారు ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము మాత్రము పొందియుండిరి. అప్పుడు పేతురును యోహానును వారిమీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి (అపొస్తలుల కార్యములు 8:14-17).

సాధారణంగా అపొస్తలుల కార్యములలో (నేటివలె), ప్రజలు విశ్వాసములోకి మొదటిగా వచ్చినప్పుడు పరిశుద్ధాత్ముడు కుమ్మరించబడతాడు కాని తరువాత కాదు. ఈ విషయంలో, ఇక్కడ దృష్టాంతం పెంతెకొస్తును పోలి ఉంది: విశ్వాసులు మారుమనస్సు పొందిన తరువాత ఆత్మను పొందుకున్నారు. ఆత్మ కుమ్మరింపు అద్భుతముగా ప్రదర్శించబడిన ప్రత్యేకమైన సమయము ఇది. ఆత్మ సమరయుల మీదికి ఈ విధముగా ఎందుకు దిగాడు?

మంచిది, ఆత్మ యొక్క ఈ అసాధారణ కుమ్మరింపుకు ఉత్తమ వివరణ ఏమిటంటే, సమరయులు క్రైస్తవ్యములోకి అధిక సంఖ్యలో చేర్చబడిన మొదటి సమయమును ఇది గుర్తిస్తుంది. మీరు జ్ఞాపకం చేసుకొనుచున్నట్లుగా, దేవుని రాజ్యము యెరూషలేము నుండి యూదయ, సమరయ, భూదిగంతముల వరకు విస్తరించడానికి యేసు అపొస్తలులను నియమించాడు. యూదయలోని యెరూషలేములో పెంతెకొస్తను దినము ఆరంభ బిందువుగా ఉంది. అయితే సమరయులు మిళిత వారసత్వం కలిగినవారు, యూదులు మరియు అన్యులు, మరియు వారు పాత నిబంధన ఆదేశాల ప్రకారం దేవునిని అరాధించరు. కాబట్టి, సువార్త సమరయకు చేరుకున్నప్పుడు, ఇది ఒక నూతన దశను, యేసు ఆయన శిష్యులను నియమించిన పని నెరవేర్పులో ఒక ప్రధాన మెట్టును సూచిస్తుంది. జాతి సరిహద్దులు దాటి సువార్త మొదటిగా విస్తరణ చెందిన సంఘటన ఇది. సమరయులను సంఘములో సంపూర్ణంగా చేర్చవచ్చని అపొస్తలులకు మరియు ఇతర సంఘ సభ్యులకు సాక్షమిచ్చేందుకు పరిశుద్ధాత్ముడు ఈ విశ్వాసులకు భాషలలో మాట్లాడు అధికారం ఇచ్చాడు.

సమరయలో ఆత్మ కార్యమును గూర్చిన ఈ అవగాహనను దృష్టిలో ఉంచుకొని, కైసరియను చూద్దాము, అక్కడ పెంతకొస్తు దినమందు జరిగిన సంఘటనను జ్ఞాపకం చేసుకొనే విధంగా పరిశుద్ధాత్ముడు సంఘములో మరొక్కసారి ఎలా ప్రత్యక్షపరచబడ్డాడో చెప్పబడింది.

## కైసరియ

సమరయలోని అనామధేయ నగరంలో జరిగిన సంఘటన వలెనే, కైసరియ పరిస్థితి కూడా సువార్త మరొక జాతి సరిహద్దును దాటి వెళ్లిన మొదటి సమయమును గుర్తిస్తుంది. ఈ సందర్భములో, అన్యులు అధిక సంఖ్యలో క్రీస్తునందు విశ్వాసముంచారు, ప్రత్యేకముగా రోమా శతాధిపతియైన కొర్నేలి మరియు ఆయన కుటుంబము.

అపొస్తలుల కార్యములు 10:44-47 పేతురు కొర్నేలి కుటుంబముకు సువార్త ప్రకటించినప్పుడు ఏమి జరిగిందో నివేదిస్తుంది.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

> పేతురు ఈ మాటలు ఇంక చెప్పుచుండగా అతని బోధ విన్నవారందరిమీదికి పరిశుద్ధాత్మ దిగెను. సున్నతి పొందినవారిలో పేతురుతో కూడ వచ్చిన విశ్వాసులందరు, పరిశుద్ధాత్మ వరము అన్యజనులమీద సయితము కుమ్మరింప బడుట చూచి విభ్రాంతినొందిరి. ఏలయనగా వారు భాషలతో మాటలాడుచు దేవుని ఘనపరచుచుండగా వినిరి. అందుకు పేతురు "మనవలె వీరును పరిశుద్ధాత్మను పొందారు" అని చెప్పాడు (అపొస్తలుల కార్యములు 10:44-47).

మరోసారి, పెంతెకొస్తుకు సమాంతరత స్పష్టంగా కనిపిస్తుంది: సువార్త నమ్మినవారు భాషలతో మాట్లాడిరి. కైసరియలోని విశ్వాసులు మనవలె పరిశుద్ధాత్మను పొందారు అని పేతురు చెప్పినప్పుడు, బహుశా పెంతెకొస్తునాడు కుమ్మరించబడిన పరిశుద్ధాత్మను ఆయన సూచిస్తున్నాడు.

పాత నిబంధనలో, అన్యులు ఇశ్రాయేలుతో దేవుడు చేసిన ప్రత్యేకమైన నిబంధనకు వెలుపల ఉన్నారు. మరియు నమ్మకమైన యూదులు మారుమనస్సు పొందని అన్యులతో తమ్ముతాము వేరుపరచుకున్నారు. కాబట్టి, అన్యులు మొదటిగా యూదామతములోకి మార్చబడకుండ క్రీస్తును అంగీకరించినప్పుడు ఆదిమ సంఘముకు ఇది ఆశ్చర్యం కలిగించింది.

పర్యవసానంగా, అన్య రాజ్యములకు కూడా తలుపు తెరువబడింది అని ప్రత్యక్షపరచడానికి పరిశుద్ధాత్ముడు ఈ అద్భుతమైన రీతిలో కొర్నేలి మరియు ఆయన కుటుంబము మీద కుమ్మరించబడ్డాడు. అపొస్తలుల కార్యములు 11:4, 15, 18లోని ఈ మాటలు వినండి, అక్కడ అన్యులు సువార్త అంగీకరించినప్పుడు సంఘము ఏ విధముగా స్పందించిందో లూకా నివేదించాడు.

> అందుకు పేతురు మొదటనుండి వరుసగా వారికి ఆ సంగతి ఈలాగు వివరించి చెప్పెను ... "నేను మాటలాడ నారంభించినప్పుడు పరిశుద్ధాత్మ మొదట మన మీదికి దిగిన ప్రకారము వారి మీదికిని దిగెను." ... వారు ఈ మాటలు విని మరేమి అడ్డము చెప్పక అట్లయితే "అన్య జనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు దయచేసి యున్నాడని చెప్పుకొనుచు దేవుని మహిమ పరచిరి" (అపొస్తలుల కార్యములు 11:4, 15, 18).

పెంతెకొస్తును పోలిన విధముగా అన్యజనుల మీదికి ఆత్మ దిగివచ్చుట ద్వారా, వారి మారుమనస్సు నిజమైనదని, మరియు రాజ్యమును అన్యజనుల ద్వారా నిర్మిస్తానని చెప్పిన ఆయన ప్రణాళిక ఆరంభమైందని పరిశుద్ధాత్ముడు తెలియజేశాడు.

సమరయ మరియు కైసరియలో జరిగిన ఆత్మ కార్యమును మనము ఇప్పటివరకు చూశాము గనుక, ఎఫెసులో ఏమి జరిగిందో చూచుటకు ఇప్పుడు సిద్ధముగా ఉన్నాము.

## ఎఫెసీ

ఈ సంఘటన అపొస్తలుల కార్యములు 19:1-6లో నమోదు చేయబడింది, అక్కడ ఈ కథనమును మనము చదువుతాము:



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

> పౌలు ... ఎఫెసునకు వచ్చి కొందరు శిష్యులను చూచి “మీరు పరిశుద్ధాత్మను పొందితిరా?” అని వారి నడుగగా వారు “పరిశుద్ధాత్ముడున్నాడన్న సంగతియే మేము వినలేదని” చెప్పిరి. అప్పుడతడు ఆలాగైతే “మీరు దేనినిబట్టి బాప్తిస్మము పొందితిరని” అడుగగా వారు “యోహాను బాప్తిస్మమునుబట్టియే” అని చెప్పిరి. అందుకు పౌలు, “యోహాను తన వెనుక వచ్చువానియందు, అనగా యేసు నందు విశ్వాసముంచవలెనని ప్రజలతో చెప్పుచు, మారు మనస్సు విషయమైన బాప్తిస్మమిచ్చెనని చెప్పెను.” వారు ఆ మాటలు విని ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము పొందిరి. తరువాత పౌలు వారిమీద చేతులుంచగా పరిశుద్ధాత్మ వారిమీదికి వచ్చెను. అప్పుడు వారు భాషలతో మాటలాడుటకును ప్రవచించుటకును మొదలుపెట్టిరి (అపొస్తలుల కార్యములు 19:1-6).

మరోసారి, పెంతెకొస్తుకు గణనీయమైన సమాంతరాలను మనము చూస్తాము. వారు యేసు నామములోకి బాప్తిస్మము పొందిన పిమ్మట, ఈ మనుష్యుల మీదికి పరిశుద్ధాత్ముడు దిగి వచ్చాడు మరియు వారు భాషలలో మాట్లాడుట మరియు ప్రవచించుట మొదలుపెట్టారు.

ఈ వాక్యభాగములో, యూదయ మరియు సమరయకు దూరముగా, చిన్న ఆసియాలోని ఒక ప్రధాన నగరమైన ఎఫెసులో పరిశుద్ధాత్మ కుమ్మరింపును గూర్చి లూకా వివరించాడు. మనము చూచినట్లుగా, యెరూషలేము మొదలుకొని, సమరయ మరియు అన్యజనులకు ఆత్మ కార్య విస్తరణను లూకా అప్పటికే గుర్తించాడు. ఇక్కడ అసాధరణమైన విషయమేమిటంటే ఆత్మను పొందుకున్నవారు బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యులు. బహుశా, వీరు సుదీర్ఘంగా వేచిచూస్తున్న మెస్సీయ యేసేనని యోహాను బయలుపరచుటకు ముందే బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క సాక్ష్యము పొంది మారుమనస్సు పొందిన యూదులు కావచ్చు.

లూకా అపొస్తలుల కార్యములు ఆరంభములో నొక్కి చెప్పిన ఒక సమస్యకు ఈ సంఘటన ముగింపుగా ఉన్న కారణమున లూకా దీనిని ఉద్ఘాటించాడు: బాప్తిస్మమిచ్చు యోహానుకు మరియు యేసుకు మధ్య ఉన్న సంబంధము. మీరు దీనిని అపొస్తలుల కార్యములు 1:5లో చూడవచ్చు, యేసు తన పరిచర్యను బాప్తిస్మమిచ్చు యోహాను పరిచర్యతో విభేదించాడు:

> యోహాను నీళ్లతో బాప్తిస్మము ఇచ్చెను గాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను (అపొస్తలుల కార్యములు 1:5).

ఎఫెసులో బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యుల మీద ఆత్మ కుమ్మరించబడిన ఈ సంఘటన ఆత్మను తీసుకువచ్చు యేసు కార్యము ఒక నూతన స్థాయికి చేరుకుంది అని సూచిస్తుంది. బాప్తిస్మమిచ్చు యోహాను శిష్యులు కూడా క్రీస్తు అనుచరులు కావాలి మరియు క్రీస్తు ఆత్మ పొందుకోవాలి. క్రీస్తును పూర్తిగా హత్తుకొనుటలో పరిశుద్ధాత్మ శక్తిలో జీవించడంలో ఎంతమాత్రమూ తక్కువ కాకుండా ఉండడం అనేది దేవుని చిత్తమునకు సరిపడినదిగా ఉంది.

అపొస్తలులు సంఘ లక్ష్యాన్ని ముందుకు కొనసాగించుచుండగా, రాజ్యపు సరిహద్దులలో వారి పని పరిశుద్ధాత్మ యొక్క అద్భుత కుమ్మరింపు ద్వారా స్థిరంగా నిర్ధారించబడిందని లూకా స్పష్టం చేశాడు. ఆత్మ శక్తి ద్వారా, సువార్త సందేశం యెరూషలేము మొదలుకొని, యూదయ, సమరయ మరియు

భూదిగంతముల వరకు నిరావరోధముగా విస్తరించబడింది. నేడు కూడా, కేవలము పరిశుద్ధాత్మ ద్వారానే సంఘము మార్పుచెందుతుంది మరియు సువార్తను ప్రభావవంతంగా ప్రకటిస్తుంది. మనము సువార్త సందేశముకు దైవికమైన మరియు ప్రభావవంతమైన సాక్షులుగా ఉండాలంటే ఆత్మ శక్తిమీద ఆధారపడడం నేర్చుకోవాలి.

## అపొస్తలులు

ఇప్పటివరకు పరిశుద్ధాత్మ పాత్రను గూర్చి పరిశీలన చేశాము గనుక, మన రెండవ అంశమును చూచుటకు ఇప్పుడు సిద్ధముగా ఉన్నాము: అపొస్తలులు. క్రీస్తు పరలోకముకు ఆరోహణమవ్వక ముందు, ఆయన పరిచర్యను కొనసాగించుటకు, సువార్త ద్వారా ఆయన రాజ్యమును యెరూషలేము మొదలుకొని భూదిగంతముల వరకు విస్తరించుటకు అపొస్తలులను నియమించాడు. ఈ పాఠం ఆరంభములో అపొస్తలుల కార్యములు 1:8లో ఆదిమ సంఘములో పరిశుద్ధాత్ముని పాత్రను గూర్చిన వివరణను మనము చూశాము. మరోసారి యేసు ఆయన అపొస్తలులతో మాట్లాడిన మాటలు వినండి:

> అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను (అపొస్తలుల కార్యములు 1:8).

మన పాఠంలోని ఈ సమయంలో, ఈ వచనములో కనిపించే రెండవ విషయమును మనం పరిశీలన చేద్దాము: అపొస్తలుల పాత్ర. యేసు ఇక్కడ చెప్పినట్లుగా, అపొస్తలులు భూదిగంతముల వరకు ఆయనకు సాక్షులైయుండునట్లు పరిశుద్ధాత్ముడు వారికి అనుగ్రహించబడెను.

ఆదిమ సంఘములో, ప్రతికూల పరిస్థితులలో సువార్తను ప్రకటించిన వారు "హతసాక్షులు"గా లేదా "సాక్షులు"గా పిలువబడ్డారు. అత్యంత తీవ్రమైన సందర్భాలలో, క్రీస్తుకు సాక్షులుగా ఉన్నవారు హింసించబడ్డారు లేదా చంపబడ్డారు. వాస్తవానికి, చాలామంది అపొస్తలులు ఈ విధముగానే చనిపోయారు అని సంఘ సాంప్రదాయం మనకు తెలియజేస్తుంది. లూకా ఆదిమ సంఘమును గూర్చి వ్రాసినప్పుడు ప్రతికూల పరిస్థితులలో క్రీస్తుకు సాక్షులుగా ఉండుట అను ఈ అంశము ఒక ప్రాముఖ్యమైన విషయంగా ఉంది. మరియు ఈ విషయంలో, క్రీస్తు కొరకు ధైర్యవంతులైన మరియు సమర్థవంతులైన సాక్షులుగా ఉన్న అపొస్తలులకు ఎవరు సాటిలేరు.

క్రీస్తుకు సాక్షులుగా ఉన్న అపొస్తలుల పాత్ర యొక్క మూడు కోణములను మనము పరిశీలన చేద్దాము. మొదటిగా, వారి సాక్ష్యము ప్రత్యేకమైనది అను విషయమును చూద్దాము. రెండవదిగా, అది అధికారికమైనది అను విషయమును చూద్దాము. మరియు మూడవదిగా, వారి సాక్ష్యము యొక్క వైవిధ్య స్వభావాన్ని చూద్దాము, సువార్త సందేశమును అందించుటలో వారు ఉపయోగించిన వివిధ మాధ్యమాలు. అపొస్తలుల పని యొక్క ప్రత్యేక లక్షణాలను చూస్తూ ఆరంభించుదము.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

## ప్రత్యేకమైన

అపొస్తలులు కనీసం రెండు కారణాలవల్ల ప్రత్యేకమైనవారుగా ఉన్నారు. ఆరంభించుటకు, తమ పనికొరకు ఉండవలసిన లక్షణాలు మరొకరిని అపొస్తలునిగా పిలువకుండ మినహాయించాయి.

### అవసరతలు

యేసు యొక్క పండ్రెండుగురు అపొస్తలులలో ఒకడైన ఇస్కరియోతు యూదా, ఆయనను సిలువవేయువారికి అప్పగించాడు అని మనందరికీ తెలుసు. తరువాత, యూదా తన ప్రాణాన్ని తీసుకున్నాడు, పదకొండు అపొస్తలులు మాత్రమే ఉన్నారు. అటుతరువాత, యేసు పరలోకముకు ఆరోహణమైనప్పుడు, తక్కిన పదకొండుమంది యొక్క మొదటి ప్రధానమైన పని ఏమిటంటే యూదా స్థానంలో పండ్రెండవ అపొస్తలుని ఎన్నుకోవడం.

అపొస్తలుల కార్యములు 1:21-26లో, క్రొత్త అపొస్తలునికి ఉండవలసిన లక్షణమును పేతురు ఈ విధంగా వివరించాడు.

> "ప్రభువైన యేసు మనయొద్దనుండి పరమునకు చేర్చుకొనబడిన దినము వరకు, ఆయన మన మధ్య సంచరించుచుండిన కాలమంతయు మనతో కలిసియున్న వీరిలో ఒకడు, మనతో కూడ ఆయన పునరుత్థానమునుగూర్చి సాక్షియై యుండుట ఆవశ్యకమని చెప్పెను." అప్పుడు వారు ... ఇద్దరిని నిలువబెట్టి ఇట్లని ప్రార్థనచేసిరి, ... "వీరిద్దరిలో నీవు ఏర్పరచుకొనినవానిని కనబరచుమనిరి" అంతట వారు వీరినిగూర్చి చీట్లు వేయగా మత్తీయ పేరట చీటి వచ్చెను (అపొస్తలుల కార్యములు 1:21-26).

అపొస్తలునిగా ఉండుటకు కావలసిన ఆవశ్యకములను ఈ వచనాలు తెలియజేస్తున్నాయి, ఇవన్నీ లేఖనములో చెప్పబడిన అపొస్తలులకు ప్రత్యేకమైనవిగా ఉన్నాయి. మొదటిగా, వారు ప్రత్యక్షంగా యేసు నుండి బోధను అందుకోవాలి. రెండవదిగా, వారు పునరుత్థానుడైన యేసును చూడాలి. మరియు మూడవదిగా, ప్రత్యక్షంగా దేవుడే వారిని నియమించాలి. వారు యేసు భూలోక పరిచర్య సమయములో బోధను అందుకున్నారు, పునరుత్థానుడైన యేసును చూశారు, మరియు వారందరిని యేసే స్వయంగా నియమించాడు కాబట్టి పదకొండుమంది అపొస్తలులు ఈ షరతులను చేరుకున్నారు.

మత్తీయకు యేసు ఆయన భూలోక పరిచర్య సమయములో బోధించాడు, ఆయన పునరుత్థానుడైన యేసును చూశాడు, మరియు చీట్లు వేయుట ద్వారా ప్రత్యక్షంగా దేవుడే ఆయనను నియమించాడు కాబట్టి ఈయన కూడా షరతులను చేరుకున్నాడు.

మత్తీయ తరువాత, కేవలము ఒక వ్యక్తి మాత్రమే లేఖనములో అపొస్తలునిగా నియమించబడ్డాడు: పౌలు. యేసు పరలోకముకు ఆరోహణమైన తరువాత పౌలు అపొస్తలునిగా నియమించబడ్డాడు, కాబట్టి ఆయన నియామకమును గూర్చి సంఘముకు సందేహం కలిగింది. అయితే వాస్తవానికి ఆయన పునరుత్థానుడైన యేసును చూశాడు మరియు స్వయంగా ఆయన నుండి నేర్చుకున్నాడు, మరియు యేసే స్వయంగా ఆయనను నియమించాడని లేఖనము మనకు బోధిస్తుంది.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 9:3-6లో లూకా నివేదించినట్లుగా, దమస్కు మార్గములో పౌలు పునరుత్థానుడైన యేసును చూశాడు. అంతేకాక, అపొస్తలుల కార్యములు 9:15, మరియు 22:12-16లో మనము చదువునట్లుగా, దేవుడే స్వయంగా ఆయనను ఏర్పరచుకున్నాడు. వాస్తవానికి, అపొస్తలుల కార్యములు 9, 22 మరియు 26లో నిజమైన అపొస్తలుడు అని ఆయన ప్రకటనను ధృవీకరించుటకు పౌలు యొక్క నియామకమును లూకా మూడుసార్లు వివరించాడు.

అయితే యేసు ఆరోహణమయ్యేవరకు పౌలు విశ్వాసములోకి రాలేదు గనుక ఆయన అర్హతలు కొంతవరకు అసాధారణమైనవని ఆయన ఒప్పుకున్నాడు. 1 కొరింథీయులకు 15:8-9లో పౌలు తన ప్రత్యేకమైన అపొస్తలత్వమును ప్రస్తావించాడు:

> అందరికి కడపట అకాలమందు పుట్టినట్టున్న నాకును కనబడెను;
> ఏలయనగా నేను అపొస్తలులందరిలో తక్కువవాడను (1 కొరింథీ. 15:8-9)

## మూలాధారమైన సమయం

ఈ ప్రత్యేకమైన షరతులను కలిగియుండుటతో పాటుగా, వారు సంఘ జీవితంలో మూలాధారమైన సమయములో పరిచర్య చేశారు గనుక అపొస్తలులు ప్రత్యేకమైనవారుగా ఉన్నారు. ఈ ప్రత్యేక సమయములో, యేసు క్రీస్తు సంఘమును స్థాపించే పనికి వారు నియమించబడ్డారు. వారు తమ బాధ్యతను నెరవేర్చారు కాబట్టి మరియు సంఘము వారి పునాది మీద స్థిరముగా నిలిచింది కాబట్టి, వారికి అప్పగింపబడిన ప్రత్యేకమైన పని మరొకసారి చేయవలసిన అవసరత లేకపోయింది.

అపొస్తలులు సంఘమునకు పునాదిగా పనిచేసిన అనేక సందర్భాలను లూకా నమోదు చేశాడు. మునుపటి పాఠంలో మనము చూచినట్లుగా, యెరూషలేము మొదలుకొని, యూదయ, సమరయ మరియు భూదిగంతముల వరకు సువార్తకు ప్రధమ సాక్షులుగా ఉన్నవారు అపొస్తలులు. వారి సువార్త పరిచర్య ద్వారా, మొదటి క్రైస్తవులు యూదా మతము నుండి, సమరయుల దుర్మార్గ ఆరాధన నుండి, మరియు అన్య విగ్రహారాధన నుండి క్రీస్తులోకి వచ్చారు. వారి నాయకత్వము ద్వారా, చరిత్రలో మొదటి సంఘాలు స్థాపించబడ్డాయి, వాటిలో సంఘము అనుసరించే పద్ధతులు ఉన్నాయి. ఇవి మరియు ఇతర అనేక మార్గాలలో, అపొస్తలులు ఒక ప్రత్యేకమైన సమయములో ఒక ప్రత్యేకమైన పని చేశారు. ఈ కాలము మరల తిరిగిరాదు, మరియు ఈ పని మరల పూర్తి చేయవలసిన అవసరత కూడా లేదు.

ఎఫెసీయులకు 2:19-20లో, అపొస్తలుల యొక్క ప్రత్యేక మూలాధార పాత్రను పౌలు ఈ విధముగా సంగ్రహించాడు.

> దేవుని యింటివారు క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాదిమీద కట్టబడియున్నారు (ఎఫెసీ.2:19-20).

మరొక మూలరాయి, మరొక యేసు ఉండరు. అదే విధంగా, సంఘముకు పునాదిగా పనిచేసిన మరొక పునాది, అపొస్తలులు మరియు ప్రవక్తల సమితి ఎప్పటికీ ఉండవు.

దురదృష్టవశాత్తూ, ఆ విధమైన అధికారం కలిగిన అపొస్తలులు వారి మధ్య పరిచర్య చేస్తున్నారని నేటి సంఘాలు చెప్పుకుంటున్నాయి. ఏదేమైనా, వాస్తవిక అపొస్తలులు తమ పనికి కావలసిన ప్రత్యేక



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

అర్హత కలిగియున్నారని లూకా స్పష్టం చేశాడు, మరియు ఎన్నటికీ పునరావృతం చేయబడని ప్రత్యేకమైన మూలాధార సమయములో వారు పనిచేశారు. అపొస్తలుల యొక్క సాక్ష్యాలు క్రొత్త నిబంధన గ్రంథములో మనకు ఉన్నాయి, కాని నేటి సంఘాలలో ఈ విధమైన అపొస్తలులను మనము ఆశించకూడదు.

## అధికారికమైన

అపొస్తలులు క్రీస్తుకు ఒక ప్రత్యేకమైన రీతిలో సాక్షులుగా ఉన్నారని ఇప్పటివరకు మనము చూశాము గనుక, వారి సాక్ష్యము యొక్క అధికారికమైన స్వభావమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము. అపొస్తలుల కార్యములందంతటా అపొస్తలుల యొక్క అధికారము అనేక విధాలుగా కనిపిస్తుంది, కాని సరళత కొరకు వీటిలో నాలుగు మాత్రమే పరిశీలన చేద్దాము. మొదటిగా, అపొస్తలుల అధికారము వారు చేసే పనిలో కనిపిస్తుంది. రెండవదిగా, వారి పరిచర్య మీద దేవుని ఆశీర్వాదములో కనిపిస్తుంది. మూడవదిగా, అద్భుత కార్యములు చేయు వారి శక్తి ద్వారా కనుపరచబడుతుంది. మరియు నాల్గవదిగా, వారు పొందుకొనుచున్న ప్రత్యక్షతల ద్వారా స్పష్టం చేయబడుతుంది. వారి పని వారి అధికారమును ఏ విధముగా చూపిస్తుందో పరిశీలన చేస్తూ ఆరంభించుదము.

### పని

"అపొస్తలుడు," లేదా గ్రీకులో అపొస్టోలోస్ అను పదమునకు, ప్రాథమికంగా పంపబడినవాడు అని అర్థం. ఇది సాధారణంగా సందేశకులను సూచించుటకు, ఒక పనిని నెరవేర్చుటకు పంపబడిన ఏజెంట్లను, మరియు పంపిన వారి పక్షమున మాట్లాడుటకు పంపబడిన రాయబారులను సూచించుటకు ఉపయోగించబడింది. ఉదాహరణకు, లూకా 10లో దేవుని రాజ్య సువార్తను ప్రకటించడానికి యేసు డెబ్బై-రెండు మందిని నియమించినప్పుడు, వీరు కొంతకాలం పాటు క్రీస్తు అధికారమును కలిగియుండుటకు పంపబడిన తాత్కాలిక రాయబారులుగా ఉన్నారు.

లూకా 10:16లో, యేసు మిషనరీలను ఈ మాటలతో నియమించాడు:

> మీ మాట వినువాడు నా మాట వినును, మిమ్మును నిరాకరించువాడు నన్ను నిరాకరించును, నన్ను నిరాకరించువాడు నన్ను పంపినవానిని నిరాకరించునని (లూకా 10:16).

ఇక్కడ మిషనరీలు క్రీస్తుకు ప్రతినిధులుగా ఉన్నట్లు మనం చూస్తాము. మిషనరీలను స్వీకరించినవారు క్రీస్తును స్వీకరించినట్లు, మరియు క్రీస్తును స్వీకరించినవారు ఆయనను పంపినవానిని, అనగా తండ్రిని స్వీకరించినట్లు పరిగణించబడతారు.

దీనికి మించి, లూకా 10:17-19లో మిషనరీలు తిరిగి వచ్చినప్పుడు జరిగిన చర్చను వినండి:

> ఆ డెబ్బదిమంది శిష్యులు సంతోషముతో తిరిగి వచ్చి, "ప్రభువా, దయ్యములు కూడ నీ నామమువలన మాకు లోబడుచున్నవని" చెప్పగా ఆయన, "సాతాను మెరుపు వలె ఆకాశమునుండి పడుట చూచితిని. ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటిమీదను మీకు అధికారము

> అనుగ్రహించియున్నాను; ఏదియు మీ కెంతమాత్రమును హానిచేయదు" (లూకా 10:17-19).

ఆయన వారిని మిషనరీలుగా నియమించినప్పుడు, యేసు ఆయన అధికారములో కొంతభాగం డెబ్బై-రెండు మందికి అప్పగించాడు. కాబట్టి, ఆయన ప్రాతినిధ్యం వారికి ప్రతీక కాదు. బదులుగా, వారు ఆయన అధికారము పొందిన ఏజెంట్లు. వారు తప్పులులేని బోధకులు కాదు, కాని దయ్యములను వెళ్లగొట్టే మరియు రాజ్య ఆగమనమును ప్రకటించే అధికారం కలిగినవారుగా ఉన్నారు.

ఇదే విధంగా, అపొస్తలులు అధికారం కలిగిన రాయబారులుగా ఉన్నారు. కాని అపొస్తలుల కార్యములలో క్రీస్తుకు వారు ప్రతినిధులుగా ఉన్న విధానం ఇతర శిష్యులకు రెండు ముఖ్యమైన మార్గాలలో భిన్నంగా ఉంది. మొదటిగా, అపొస్తలులు కేవలము సువార్త ప్రకటించుటకు మాత్రమే కాదుగాని సంఘము యొక్క పనికి కూడా నియమించబడ్డారు అని లూకా కథనాలు స్పష్టం చేస్తున్నాయి. అపొస్తలుల కార్యములలో అపొస్తలులు మరికొందరు వ్యక్తులను లేదా పనిని భర్తీచేయలేదు. వారు క్రీస్తు అప్పగించిన అధికారమును కేవలము కొంత సమయం మాత్రమే కాకుండ సర్వదా కలిగియున్నారు. రెండవదిగా, క్రీస్తు సంఘ స్థాపన మరియు పరిపాలనకు సంబంధించిన ప్రతి విషయమును చర్చించే అధికారం అపొస్తలులకు ఉంది. అపొస్తలుల కార్యములు 15లో యెరూషలేము సభను గూర్చిన నివేదిక సూచించినట్లుగా, అపొస్తలుల మాటలను సంఘము అంగీకరించాలి. వారు ఇచ్చిన తీర్పులు ఏమైనా సరే అవి దేవుని చిత్తముగా అంగీకరించబడాలి. 2 పేతురు 3:2లో అపొస్తలుల అధికారమును గూర్చి పేతురు చర్చించిన విధమును వినండి:

> ... ప్రభువైన రక్షకుడు మీ అపొస్తలుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞను మీరు జ్ఞాపకము చేసికొనవలెనను విషయమును మీకు జ్ఞాపకముచేసి మీ మనస్సులను రేపుచున్నాను (2 పేతురు 3:2).

ఇక్కడ పేతురు సూచిస్తున్నట్లుగా, అపొస్తలులు యేసు యొక్క చిత్తము మరియు బోధనకు నమ్మకమైన దాసులుగా పనిచేశారు గనుక వారి మాటలను స్వీకరించాలి.

ఇప్పటివరకు అపొస్తలుల పాత్రను చర్చించాము గనుక, సువార్త వ్యాప్తి ద్వారా దేవుడు వారి ప్రత్యేకమైన పరిచర్యను ఏ విధముగా ఆశీర్వదించాడో ఇప్పుడు పరిశీలన చేద్దాము.

## ఆశీర్వాదము

అపొస్తలుల కార్యములలో, అపొస్తలులు సువార్త ప్రకటించిన ప్రతిసారి మారుమనస్సు పొందినవారిని వారికి అప్పగించుట ద్వారా దేవుడు వారిని ఆశీర్వదించాడు. మనము చూచినట్లుగా, పెంతెకొస్తను దినమందు పేతురు చేసిన ప్రసంగం సంఘమును 120 మంది నుండి 3,000 మంది వరకు అభివృద్ధి చేసింది. మరియు ఇవ్విధమైన ఆశీర్వాదము అపొస్తలుల కార్యములందంతటా కొనసాగింది.

ఒక రచయితగా, సంఘము యొక్క ఈ బాహ్య, సంఖ్యాపరమైన అభివృద్ధి దేవుని ఆమోదముకు మరియు శక్తికి నిదర్శనమని లూకా తన పాఠకులకు నేర్పించడానికి జాగ్రత్త వహించాడు. ఆయన దీనిని చేసిన ఒక మార్గము గౌరవనీయుడైన గమలియేలు మాటలను ఉల్లేఖించుట.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

అపొస్తలుల కార్యములు 5:38-39లో, గమలియేలు సభ యెదుట అపొస్తలులను గూర్చి ఈ మాటలు పలికాడు:

> ఈ మనుష్యుల జోలికి పోక వారిని విడిచిపెట్టుడి. ఈ ఆలోచనయైనను ఈ కార్యమైనను మనుష్యులవలన కలిగినదాయెనా అది వ్యర్థమగును. దేవునివలన కలిగినదాయెనా మీరు వారిని వ్యర్థపరచలేరు; మీరొకవేళ దేవునితో పోరాడువారవుదురు సుమీ (అపొస్తలుల కార్యములు 5:38-39).

ఈ దృక్కోణం నుండి చూస్తే, పరిశుద్ధాత్ముడు వారికి శక్తినిచ్చి వారి పరిచర్యను ధృవీకరించాడనడానికి అపొస్తలుల యొక్క ఆశీర్వాదకరమైన సువార్త పరిచర్య రుజువుగా ఉంది.

వారి పని మరియు వారి పరిచర్యపై దేవుని సంఖ్యాపరమైన ఆశీర్వాదము ద్వారా ఇవ్వబడిన రుజువుతో పాటుగా, అపొస్తలుల యొక్క అధికారమును వారి పరిచర్యలో భాగంగా ఉన్న అద్భుతాలలో కూడా చూడవచ్చు.

## అద్భుతాలు

బైబిలందంతటా, అద్భుతాల యొక్క ప్రధాన విధి ఏమిటంటే, దేవుని రాయబారులు సత్యము మాట్లాడతారు మరియు దేవుడు అప్పగించిన అధికారమును కలిగియుంటారు అని ధృవీకరించుట. నిర్గమకాండములో, మోషే సత్య దేవుని పక్షమున మాట్లాడుచున్నాను అని ధృవీకరించుటకు ఫరో యెదుట అనేక అద్భుత కార్యాలు చేశాడు. 1 మరియు 2 రాజులలో, ఏలీయ మరియు ఎలీష చేసిన అద్భుతాలు, వారి ప్రవచనాలు మరియు బోధనలు దేవుని నుండి వచ్చినవని ధృవీకరించాయి. సువార్తలలో, యేసు తానే క్రీస్తని, దేవుడు అభిషేకించిన సేవకుడని, తన ప్రజలను రక్షించి పాలించుటకు పంపబడిన ప్రవక్తయని ధృవీకరించడానికి అద్భుత కార్యాలు చేశాడు.

మరియు అదే విధంగా, అపొస్తలుల కార్యములలో అపొస్తలులు చేసిన అద్భుతాలు క్రీస్తును గూర్చిన వారి సాక్ష్యము నిజమని నిరూపించాయి. అపొస్తలుల కార్యములు 5:16లో అపొస్తలులు రోగులను స్వస్థపరచారు. అపొస్తలుల కార్యములు 14:8లో కుంటివాడిని బాగుచేశారు. అపొస్తలుల కార్యములు 9:40లో, చనిపోయిన వ్యక్తిని లేపారు. అపొస్తలుల కార్యములు 13:11లో, దుష్టులను బాధించారు. అపొస్తలుల కార్యములు 12:10లో, చెరసాల నుండి తప్పించుకున్నారు. అపొస్తలుల కార్యములు 27:44లో ఓడ బద్దలైనప్పుడు తప్పించుకొని దరిచేరారు, మరియు అపొస్తలుల కార్యములు 28:3లో విషసర్పపు కాటును తప్పించుకున్నారు. వాస్తవానికి, అపొస్తలుల కార్యములు 5:15 ప్రకారం, వారి శక్తి బహు గొప్పది గనుక పేతురు నీడ పడిన ప్రతియొక్కరు స్వస్థపడ్డారు. మరియు అపొస్తలుల కార్యములు 19:11-12 ప్రకారం, పౌలు ముట్టుకొనిన బట్టలు దయ్యములను వెళ్లగొట్టి రోగులను స్వస్థపరచాయి. ఇటువంటి శక్తివంతమైన అద్భుతాలు దేవుని నుండి మాత్రమే కలుగుతాయి, అపొస్తలులు నిజముగా ఆయన యొక్క అధికారికమైన సాక్షులు అని ఇవి రుజువు చేస్తాయి.

ఇందుమూలముగానే పౌలు తాను చేసిన అద్భుతాలను 2 కొరింథీ. 12:12లో ఈ విధంగా వర్ణించాడు:

> సూచక క్రియలను, అద్భుతములను, మహత్కార్యములను చేయుటవలన, అపొస్తలుని యొక్క చిహ్నములు పూర్ణమైన ఓరిమితో మీ మధ్యను నిజముగా కనుపరచబడెను (2 కొరింథీ. 12:12).

పరిశుద్ధాత్ముని చేత అధికారం పొందిన అద్భుత కార్యములు అపొస్తలునికి చిహ్నముగా ఉన్నాయి, క్రీస్తుకు మరియు ఆయన పనికి నిజాయితీగా సాక్ష్యమిస్తున్నారు అని చెప్పడానికి రుజువుగా ఉన్నాయి.

ఇప్పటివరకు మనము అపొస్తలుల పనిని, వారి సువార్త వ్యాప్తిపై దేవుని ఆశీర్వాదమును, మరియు వారి అద్భుతాలను చూశాము గనుక, వారు పొందుకొనిన ప్రత్యక్షత వారి అధికారముకు రుజువుగా ఎలా ఉపయోగపడిందో చూచుటకు ఇప్పుడు సిద్ధముగా ఉన్నాము.

### ప్రత్యక్షత

పరిశుద్ధాత్ముడు అపొస్తలులకు మార్గదర్శకత్వం ఇచ్చి, సత్య సువార్తను వెల్లడిచేయడానికి, సంఘములో నిర్ణయాలు తీసుకోవడానికి, సంఘము పరిపక్వతలో వృద్ధి పొందునట్లు ఆకృతిక అంశాలను రూపొందించడానికి కృపననుగ్రహించాడని లూకా చాలాసార్లు నమోదు చేశాడు. ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 10లో, పేతురు దేవుని నుండి దర్శనం పొందుకున్నాడు, అన్యులను యూదా మతములోకి మార్చకుండా నేరుగా సంఘములో చేర్చుకోవచ్చని అది ఆయనకు బోధించింది. మరియు అపొస్తలుల కార్యములు 16లో, మాసిదోనియలో సువార్త ప్రకటించి రాజ్య సువార్త గొప్పగా వ్యాపించాలను దర్శనం పౌలు పొందుకున్నాడు.

లూకా వాస్తవిక పాఠకులకు, మరియు తక్కిన ఆదిమ సంఘముకు, అపొస్తలుల పని, పరిచర్యలో ఆశీర్వాదము, నిర్థారించు అద్భుతాలు, మరియు ప్రత్యక్షత వారి నిస్సంకోచమైన అధికారముకు ధృవీకరణలుగా ఉన్నాయి. మరియు అపొస్తలుల కార్యములందంతటా లూకా చెప్పినట్లు, ఆదిమ సంఘము అపొస్తలుల యొక్క బోధలను తీర్పులను అంగీకరించి ఆమోదించుట ద్వారా వారి అధికారికమైన సాక్ష్యముకు మరియు నాయకత్వముకు స్పందించింది. మరియు అదే విధంగా, అపొస్తలుల కార్యములు వంటి పుస్తకాలలోని వారి బోధనల సారాంశాల ద్వారా మరియు క్రొత్త నిబంధనలో ధృవీకరించబడిన వారి రచనల ద్వారా ఆధునిక క్రైస్తవులు కూడా క్రీస్తు యొక్క ఈ అధికారికమైన రాయబారులకు లోబడాలి.

అపొస్తలుల సాక్ష్యము యొక్క ప్రత్యేకమైన మరియు అధికారికమైన స్వభావమును దృష్టిలో ఉంచుకొని, వారు మరియు వారి అనుచరులు క్రీస్తు సువార్తను ప్రపంచముకు తీసుకువెళ్లుటలో సాక్షులుగా ఉన్న వివిధ మార్గాలను పరిశీలన చేయడానికి మనం సిద్ధముగా ఉన్నాము.

## వివిధ మార్గాలు

అపొస్తలులు మరియు వారి అనుచరులు అపొస్తలుల కార్యములందంతటా క్రీస్తుకు సాక్షులుగా ఉన్న వివిధ మార్గాలను గూర్చిన మన చర్చ రెండు భాగములుగా విభజించబడుతుంది. మొదటిగా, క్రీస్తుకు సాక్షమిచ్చుటకు ఉపయోగించే వివిధ పద్ధతులను మనము చూద్దాము. రెండవదిగా, వారు ఈ

సాక్ష్యమును అందించిన వివిధ సందర్భాలను మనము చూద్దాము. అపొస్తలుల కార్యములలో వారు ఉపయోగించిన వివిధ పద్ధతులను మొదట చూద్దాము.

## పద్ధతులు

క్రీస్తును ప్రపంచానికి అందించుటకు అపొస్తలులు మరియు వారి అనుచరులు ఉపయోగించిన పద్ధతులను వివరించడానికి లెక్కలేనన్ని మార్గాలు ఉన్నప్పటికీ, ఆరు ప్రాథమిక విధానలను గూర్చి ఆలోచించుట సహాయకరముగా ఉంటుంది. మొదటిగా, రోమా సామ్రాజ్యమంతటా తెలియజేయబడిన సంఘటనలను, ప్రత్యేకముగా యేసు క్రీస్తు యొక్క జీవితము, మరణము మరియు పునరుత్థానము వంటి విషయాలను సూచించుట ద్వారా వారు చరిత్రను నివేదించారు.

ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 26:26లో, రాజైన అగ్రిప్పతో పౌలు ఈ మాటలు మాట్లాడాడు:

> రాజు ఈ సంగతులెరుగును గనుక అతని యెదుట నేను ధైర్యముగా మాటలాడు చున్నాను; వాటిలో ఒకటియు అతనికి మరుగైయుండ లేదని రూఢిగా నమ్ముచున్నాను; ఇది యొక మూలను జరిగిన కార్యము కాదు (అపొస్తలుల కార్యములు 26:26)

ఈ వాక్యభాగములో, ఆయన మరియు సంఘము ప్రకటించు ప్రాథమిక సత్యాలు ప్రాచీన ప్రపంచంలో సుప్రసిద్ధ సంఘటనలు అని తెలియజేయుట పౌలు యొక్క ముఖ్యమైన బిందువు అయ్యున్నది. ఇలాటి చారిత్రిక సంఘటనలను నివేదించుట అపొస్తలులు అవిశ్వాసులకు సాక్ష్యమిచ్చినప్పుడు ఉపయోగించిన ఒక సాధరణ పద్ధతిగా ఉంది.

రెండవదిగా, అపొస్తలులు తమ యొక్క సువార్త ప్రయాసకు మద్దతుగా ఉండుటకు లేఖన సత్యాలను తరచుగా నివేదించారు. యూదా పాఠకులతో మాట్లాడేడప్పుడు, తరచూ పాత నిబంధనను ఉల్లేఖించారు. ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 3:22లో, యేసు సుదీర్ఘ కాలముగా వేచి చూస్తున్న మెస్సీయ అని యూదులకు నిరూపించడానికి పేతురు మోషే మాటలను నివేదించాడు. అపొస్తలుల కార్యములు 23:6లో, పౌలు పాత నిబంధన లేఖనాల నుండి తీసుకొనబడిన మృతుల పునరుత్థానమును గూర్చిన యూదుల నమ్మకమును నివేదించాడు.

మూడవదిగా, అన్యులతో మాట్లాడునప్పుడు, ప్రకృతిలోని దేవుని ప్రత్యక్షతను మరియు అన్యమతములలో కనిపించే నిజమైన నమ్మకాలను అపొస్తలులు నివేదించారు. ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 17:24-27లో, ఏథెన్సులో సువార్త ప్రకటనకు ఆరంభ బిందువుగా దేవునిపై మరియు మానవ చరిత్రపై సాధారణ అన్యమత దృక్పథాలను పౌలు ఉపయోగించాడు. అక్కడ ఆయన చెప్పినది వినండి:

> జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకును భూమికిని ప్రభువైయున్నందున హస్తకృతములైన ఆలయములలో నివసింపడు. ఆయన అందరికిని జీవమును ఊపిరిని సమస్తమును దయచేయువాడు గనుక తనకు ఏదైనను కొదువ యున్నట్టు మనుష్యుల చేతులతో సేవింపబడువాడు

> కాడు. మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకని నుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొందురేమోయని, తన్ను వెదకు నిమిత్తము నిర్ణయకాలమును వారి నివాసస్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు. మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము (అపొస్తలుల కార్యములు 17:24-27).

ఇక్కడ పౌలు ప్రస్తుతించిన దృక్పథాలు కేవలము క్రైస్తవులు మరియు యూదులవి మాత్రమే కాదుగాని చాలామంది అన్యులు కూడా కలిగియున్నారు. వాస్తవానికి, ఏథెన్సులో అరేయొపగు సభలో పౌలు అన్యమత సాహిత్యాలను కూడా నివేదించాడు. అపొస్తలుల కార్యములు 17:28లో ఆయన చెప్పినది వినండి:

> “మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము.” అటువలె, “మనమాయన సంతానమని” మీ కవీశ్వరులలో కొందరును చెప్పుచున్నారు (అపొ. 17:28).

ఇక్కడ పౌలు ఏథెన్సులో క్రీస్తు కొరకు సాక్ష్యమిచ్చినప్పుడు, క్రైస్తవ్యము పట్ల తన అభిప్రాయమును నిర్మించుటకు గ్రీకు కవీశ్వరుల యొక్క రచనలను నివేదిస్తున్నాడు.

నాల్గవదిగా, అపొస్తలులు క్రీస్తును ఇతరులకు పరిచయం చేసిన్నప్పుడు, తమ వ్యక్తిగత అనుభవాలను నివేదించారు. అపొస్తలుల కార్యములలో, పౌలు ఈ పద్ధతిని ఉపయోగించినట్లు లూకా అనేకచోట్ల చెప్పాడు. ఉదాహరణకు, దమస్కు మార్గమందు ఆయనకు కలిగిన మారుమనస్సు అనుభవమును పౌలు సూచించాడు, దీనిని లూకా అపొస్తలుల కార్యములు 9లో నివేదించాడు. ఈ అనుభవమును అపొస్తలుల కార్యములు 22లో యూదుల సమూహము యెదుట చెప్పాడు, మరియు అపొస్తలుల కార్యములు 26లో రాజైన అగ్రిప్ప యెదుట వివరించాడు.

ఐదవదిగా, అపొస్తలులు ప్రకటించిన సువార్త సత్యమును ధృవీకరించుటకు వారు అనేక అద్భుతకార్యాలు మరియు సూచక క్రియలు చేశారు. ఈ పాఠంలో ఇంతకుముందు మనము చూచినట్లుగా, అపొస్తలుల కార్యములు అపొస్తలులు చేసిన అద్భుతాలతో నిండిపోయింది. ఆత్మ అద్భుత కార్యములు చేయుటకు అపొస్తలులకు శక్తినిచ్చినప్పుడల్లా, యేసు క్రీస్తుకు సాక్షులుగా వారిని ధృవీకరించాడు.

ఆరవదిగా, అపొస్తలులు క్రీస్తు పట్ల వారికున్న విధేయత ద్వారా సాక్షమిచ్చారు. వారు ప్రజలను క్రీస్తువైపు నడిపించడానికి వారు పొందుకున్న శ్రద్ధను నిరంతరం ఉపయోగించారు, మరియు హింసించబడినప్పుడు లేదా బెదిరించబడినప్పుడు కూడా తమ పిలుపును విడిచిపెట్టడానికి నిరాకరించారు. ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 14లో, లుస్త్రలోని ప్రజలు పౌలు మరియు బర్నబాను ఆరాధించుటకు ప్రయత్నించినప్పుడు, తాను సామాన్య మానవుడను అని చెప్పి, ప్రజలను దేవునివైపు తిరుగమని నొక్కి చెప్పాడు. మరియు అపొస్తలుల కార్యములు 4లో, పెద్దల సభ

అపొస్తలులను బెదిరించి సువార్త ప్రకటనను ఆపివేయుమని ఆజ్ఞాపించినప్పుడు, మౌనముగా ఉండుటకు అపొస్తలులు నిరాకరించారు. అపొస్తలుల కార్యములు 5:28-29లో మనము చదువునట్లుగా:

> ప్రధానయాజకుడు వారిని చూచి, "మీరు ఈ నామమునుబట్టి బోధింపకూడదని మేము మీకు ఖండితముగా ఆజ్ఞాపింపలేదా? ... అందుకు పేతురును అపొస్తలులును "మనుష్యులకు కాదు దేవునికే మేము లోబడవలెను గదా!" (అపొస్తలుల కార్యములు 5:28-29).

అపొస్తలులు సువార్తకు సాక్షులైయుండగా వివిధ పద్ధతులను ఉపయోగించారు. మరియు వారి బోధనలు మరియు ఉదాహరణల ద్వారా, ఆదిమ సంఘముకు కూడా అదే విధమైన శిక్షణ ఇచ్చారు. మనము కూడా సువార్తకు సాక్షులుగా పనిచేస్తున్నప్పుడు మనము పాటించాలని దేవుడు కోరుచున్న అనేక పద్ధతులను వెదకుటకు అపొస్తలుల కార్యములలో లూకా నివేదికలోని ఈ లక్షణము ప్రతి యుగములోని క్రైస్తవులను ప్రోత్సహించాలి.

క్రీస్తుకు సాక్ష్యమివ్వడానికి అపొస్తలులు ఉపయోగించిన వివిధ పద్ధతులతో పాటుగా, వారు క్రీస్తు కొరకు సాక్ష్యమిచ్చిన విభిన్న సందర్భాలను మనం పరిగణించాలి.

## సందర్భాలు

అపొస్తలుల కార్యములలో అపొస్తలులు సువార్తకు సాక్ష్యమిచ్చిన వివిధ సందర్భాలను సంగ్రహించడానికి అనేక మార్గాలున్నాయి. అయితే స్పష్టత కొరకు, ఈ సందర్భాలను నాలుగు వర్గములుగా వర్గీకరించుదాము. మొదటిగా, బహిరంగ ఉపదేశాలు ఉన్నాయి. అనగా ప్రసంగాలు, సమాధానమిచ్చు ప్రసంగాలు, లేదా ఇతర రకములైన ప్రసంగాల ద్వారాగానీ అపొస్తలులు బహిరంగ ప్రదేశాలలో పెద్ద సంఖ్యలో ఉన్న ప్రజలతో మాట్లాడిన సంఘటనలు ఇక్కడ మన మనస్సులో ఉన్నాయి.

ఇవ్విధమైన సందర్భాలలో, వారు మాట్లాడుచున్న శ్రోతల ప్రకారం మాటలను ఎన్నుకొనుటలో అపొస్తలులు జాగ్రత్త వహించారు. ఈ పాఠంలో ఇంతకుముందు మనము చూచినట్లుగా, వారు యూదులతో ఒక విధంగాను మరియు అన్యులతో మరొక విధముగాను మాట్లాడారు.

రెండవదిగా, అపొస్తలులు సంభాషణ లేదా తర్కము సందర్భాలలో సాక్ష్యమిచ్చారు. ఈ సందర్భంలో, ప్రతివాదనలు చేయడానికి ప్రజలను పిలచేవారు, మరియు అపొస్తలులు సువార్తను సమర్థించాలని భావించారు. ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 19లో, ఎఫెసులో తురన్ను అను ఒకని పాఠశాలలో పౌలు తర్కించాడు, ఇక్కడ సాధారణంగా జనసమూహము యెదుట అలంకారిక నైపుణ్యత మరియు క్రొత్త ఆలోచనలు పరీక్షించబడతాయి.

మూడవదిగా, అపొస్తలుల కార్యములలో అపొస్తలులు మరియు వారి అనుచరులు గృహాలలో సాక్ష్యమిచ్చారు. ప్రాచీన ప్రపంచంలో, గృహాలలో కేవలము తల్లిదండ్రులు మరియు వారి పిల్లలు మాత్రమే కాక ఎక్కువమంది ఉండేవారు. అనేకమంది బంధువులు, స్నేహితులు మరియు దాసులు ఉండేవారు. కాబట్టి, అపొస్తలుల కార్యములలో గృహాలను గూర్చి మనము చదివినప్పుడు, బంధువులు అనగా పిల్లలు, తాతలు మామ్మలు, అత్తలు మామలు, అదే విధంగా ఉద్యోగులు సేవకులు మరియు అనేక సందర్భాలలో బానిసలను కూడా మనం ఊహించాలి. ఇంటిల్లిపాదిని లెక్కిస్తే సుమారు 15 నుండి 20 మంది సభ్యులు ఉంటారు. అపొస్తలుల కార్యములలో అనేక చోట్ల అపొస్తలులు గృహాలలో సాక్ష్యమిచ్చు

ఉదాహరణలు మనకు కనిపిస్తాయి, అధ్యాయము 10లో పేతురు కొర్నేలి గృహముతో మాట్లాడుట; అధ్యాయము 16లో, పౌలు లూదియ మరియు ఫిలిప్పీ చెరసాల నాయకుని కుటుంబముతో మాట్లాడుట.

నాల్గవదిగా, అపొస్తలుల కార్యములలో వ్యక్తిగతంగా సువార్త ప్రకటన ఉదాహరణలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 25లో, వ్యక్తిగతంగా రాజైన అగ్రిప్పతో పౌలు మాట్లాడాడు, తన మాటలను అగ్రిప్ప జ్ఞానము మరియు అనుభవముకు తగ్గట్టుగా రూపొందించాడు.

సంక్షిప్తంగా, అపొస్తలులు కేవలము కొన్ని ప్రత్యేక మార్గాలలో లేదా ప్రత్యేక సందర్భాలలో మాత్రమే తమ సాక్ష్యమును పరిమితం చేయలేదు. అపొస్తలుల కార్యములను మనము అవలోకనము చేస్తున్నప్పుడు, వారు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, ప్రతి శ్రోతలకు తగిన విధంగా సువార్తను ప్రకటించటం మనం చూస్తాము. ఇలా చేయుట ద్వారా, అపొస్తలులు మనకు ఒక మాదిరిని ఇచ్చారు, మన శ్రోతలకు తగిన సువార్త అంశాలను, మరియు ప్రతి అవిశ్వాసి జీవితానికి తగిన సువార్తను ప్రకటించే ప్రత్యేక మార్గాలను కనుగొనుమని బోధించారు.

## సంఘము

పరిశుద్ధాత్మ మరియు అపొస్తలులు అను అంశాలను ఇప్పటివరకు మనము చూశాము గనుక, మన మూడవ ముఖ్య అంశమును చూచుటకు ఇప్పుడు సిద్ధముగా ఉన్నాము: అపొస్తలులు స్థాపించిన సంఘము.

సంఘము అను అంశమును రెండు మార్గాలలో పరిశీలన చేద్దాము. మొదటిగా, సంఘ అవసరతను చూద్దాము. మరియు రెండవదిగా, అపొస్తలుల యొక్క పనిని కొనసాగించుటకు వారి నుండి సంఘము పొందుకున్న సిద్ధపాటును చూద్దాము. సంఘ అవసరతను మొదటిగా పరిశీలన చేద్దాము.

### అవసరత

తన సంఘమును స్థాపించుమని క్రీస్తు అపొస్తలులకు ఆజ్ఞాపించాడు. ఎందుకని? క్రీస్తు సువార్తను ప్రపంచమంతటికీ తీసుకొనివెళ్లుట కొద్దిమందివల్ల కాదు అని అపొస్తలులకు తెలుసు; ప్రతి రాజ్యములో రాజ్య సువార్త ప్రకటించాలంటే సాక్షుల సమూహము వారికి అవసరం.

అపొస్తలుల లక్ష్యాన్ని నెరవేర్చడానికి సంఘముకు అవసరమైన రెండు విషయాలను మనము చూద్దాము. మొదటిగా, అపొస్తలుల యొక్క భౌతికపరమైన పరిమితులను చూద్దాము, వారికి నియమించబడిన బాధ్యతను వారు భౌతికంగా సాధించలేకపోయారు అను సత్యము. రెండవదిగా, వారి యొక్క తాత్కాలిక పరిమితులను చూద్దాము, వారు ఒక సాధారణ మానవ జీవిత కాలవ్యవధిని గడుపుతారు మరియు భవిష్యత్ తరాలకు సాక్షులుగా ఉండలేరు అను సత్యము. అపొస్తలుల యొక్క భౌతిక పరిమితులను చూస్తూ ఆరంభించుదము.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

## భౌతిక పరిమితులు

మనము ఇంతకుముందు చూచినట్లుగా, సువార్త ప్రకటన ద్వారా క్రీస్తుకు సాక్షులుగా ఉండుట అనేది అపొస్తలుల బాధ్యతగా ఉంది. కానీ వారు తమకుతామే ప్రపంచమంతటికీ "సజీవ పత్రికలు"గా ఉండలేరు. ఈ సమస్యకు పరిష్కారంగా, ప్రామాణికమైన సాక్షులుగా ఉండాలను బాధ్యతను అపొస్తలులు సంఘముకు అప్పగించారు. అపొస్తలుల సువార్త ద్వారా సంఘములో ప్రజలు చేర్చబడుతుండగా, ఈ విశ్వాసులు కూడా తమ వంతు "సజీవ పత్రికలు"గా ఉన్నారు. వారు సువార్తను జీవించారు, యేసును గూర్చి తమ పొరుగువారికి మరియు కుటుంబీకులకు సాక్ష్యమిచ్చారు. వారిలో కొందరు మిషనరీలు మరియు సువార్తికులు కూడా అయ్యారు. ఈ విధముగా, సంఘము దాని పనిని చేయుచుండగా ప్రతి యుగములో ప్రామాణికమైన సువార్త ప్రకటనకు ఒక స్వయం-ప్రతిరూప నమూనాను అపొస్తలులు సృష్టించారు. ఖచ్చితంగా చెప్పాలంటే, అపొస్తలుల ప్రసంగంలో ఉన్నటువంటి అదే అధికారంతో మరియు అద్భుతాల ధృవీకరణతో సంఘము సువార్త ప్రకటించలేకపోయింది. ఏదేమైనా, పరిశుద్ధాత్ముడు జీవితాలలో మరియు మాటలలో సంఘము యొక్క ప్రామాణికమైన సాక్ష్యము ద్వారా పని చేయడానికి, మరియు ఈ మాధ్యమము ద్వారా అనేకమంది క్రొత్త విశ్వాసులను చేర్చడానికి ఇప్పటికీ ఇష్టపడుచున్నాడు.

ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 11:19-21 హింస వలన చెదరియున్న విశ్వాసులను గూర్చి ఏమి చెబుతుందో వినండి:

> [వారు] యూదులకు తప్ప మరి ఎవనికిని వాక్యము బోధింపక, ఫేనీకే, కుప్ర, అంతియొకయ ప్రదేశములవరకు సంచరించిరి. ... వీరు అంతియొకయకు వచ్చి గ్రీసు దేశపువారితో మాటలాడుచు ప్రభువైన యేసును గూర్చిన సువార్త ప్రకటించిరి; ప్రభువు హస్తము వారికి తోడైయుండెను గనుక నమ్మిన వారనేకులు ప్రభువుతట్టు తిరిగిరి (అపొస్తలుల కార్యములు 11:19-21).

అపొస్తలుల యొక్క భౌతిక పరిమితులను గూర్చిన ఈ అవగాహనతో, వారి మరణము వలన కలిగిన తాత్కాలిక పరిమితులను చూద్దాము.

## తాత్కాలిక పరిమితులు

యేసు తిరిగి వస్తాడని అపొస్తలులు నమ్మారు, కాని ఎప్పుడు వస్తాడు అనే విషయం వారికి తెలియదు. అపొస్తలుల కార్యములు 12లో రాజైన హేరోదు అపొస్తలుడైన యాకోబును చంపే సమయానికి, యేసు తిరిగి వచ్చేలోపే కనీసం కొందరు అపొస్తలులు చనిపోతారు అని స్పష్టమైంది. కాబట్టి, సంఘము కేవలము అపొస్తలుల యొక్క ప్రత్యక్ష పర్యవేక్షణలోనే సువార్త ప్రకటించుట కాక, వారు మరణించిన తరువాత కూడా సంఘమును కట్టే పనిని కొనసాగించుటకు అపొస్తలులు సంఘముకు శిక్షణ ఇచ్చారు.

ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 20:25-28లో ఎఫెసీ పెద్దలతో పౌలు మాట్లాడిన మాటలు వినండి:

> ఇదిగో దేవుని రాజ్యమునుగూర్చి ప్రకటించుచు నేను మీ మధ్యను సంచరించుచుంటిని; మీలో ఎవరును ఇకమీదట నా ముఖము చూడరని

> నాకిప్పుడు తెలియును ... దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తుమందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి (అపొస్తలుల కార్యములు 20:25-28).

సువార్తను ప్రామాణికమైన మార్గాలలో ప్రకటించి మరియు విశ్వాసులను పరిపక్వతలోకి తీసుకువచ్చే పనిని సంఘము కొనసాగించుచుండగా అది క్రీస్తు మీద ఆధారపడాలని పౌలు ఆశించాడు. కాబట్టి, ఆయన మరణం తరువాత దాని నాయకులు తమ పరిచర్యను కొనసాగించడానికి సిద్ధంగా ఉండాలని చెప్పాడు. అపొస్తలుల యొక్క భౌతిక మరియు తాత్కాలిక పరిమితులను బట్టి, దేవుని రాజ్యమును వ్యాప్తి చేయుటలో సంఘము అపొస్తలుల యొక్క స్వల్ప-కాలిక మరియు దీర్ఘ-కాలిక పద్ధతులను కేంద్రముగా కలిగియుంది.

ప్రామాణిక సాక్షులను కలిగియుండుట సంఘము యొక్క ఆవశ్యకత అని ఇప్పటివరకు మనము చూశాము గనుక అపొస్తలులు సంఘమును సిద్ధపరచిన విధానమును ఇప్పుడు పరిశీలన చేద్దాము.

## సిద్ధపరచుట

దేవుని రాజ్య విస్తరణ పరిచర్యను కొనసాగించుటకు అపొస్తలులు సంఘమును సిద్ధపరచిన మార్గాలు అనేకములు ఉన్నాయి. అయితే సమయమును బట్టి కేవలము మూడు విషయాలకు మాత్రమే మన చర్చను పరిమితం చేద్దాము. మొదటిగా, అపొస్తలుల బోధకు కట్టుబడి ఉండునట్లు, అనగా యేసుకు నమ్మకమైన సాక్షులుగా ఉండునట్లు వారు సంఘమును ప్రోత్సహించిన విషయమును చూద్దాము. రెండవదిగా, పెద్దలు మరియు పరిచారకుల వంటి సంఘ నాయకులను నియమించుటకు అపొస్తలుల నిబంధనలను మనము పరిశీలన చేద్దాము. మరియు మూడవదిగా, ఖచ్చితంగా రాబోయే కష్టాలను భరించుటకు అపొస్తలులు సంఘమును ఎలా సిద్ధము చేశారో పరిశీలన చేద్దాము. అపొస్తలులు సంఘముకు అప్పగించిన బోధను మొదటిగా చూద్దాము.

### బోధన

ఎఫెసీయులకు 2లో, సంఘము క్రీస్తును ముఖ్యమైన మూలరాయిగా కలిగి అపొస్తలులు ప్రవక్తలు వేసిన పునాది మీద నిర్మించబడినది అని పౌలు వివరించాడు. ఎఫెసీ 2:19-20లో ఆయన మాటలను వినండి:

> మీరు ... పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు. క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడియున్నారు (ఎఫెసీ. 2:19-20).

ఇక్కడ అపొస్తలులు సంఘములో ఆరంభ నాయకులుగా మాత్రమే గాక, వారి బోధనల పునాది మీద సంఘము కట్టబడిందని, అవి సంఘ విశ్వాసముకు ఆధారమైనవిగా ఉన్నాయను విషయమును కూడా పౌలు తన మనస్సులో గ్రహించాడని గమనించండి.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

ఎఫెసీయులకు 3:4-6లో, పౌలు తన బోధన యొక్క పునాది బాధ్యతను ఈ విధంగా వివరించాడు:

> మీరు క్రీస్తు మర్మమునుగూర్చి నాకు కలిగిన జ్ఞానము గ్రహించుకొనగలరు. ఈ మర్మమిప్పుడు ఆత్మమూలముగా దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును ప్రవక్తలకును బయలుపరచబడి యున్నట్టుగా పూర్వకాలములయందు మనుష్యులకు తెలియ పరచబడలేదు (ఎఫెసీ. 3:4-6).

సంఘము అపొస్తలుల బోధకు కట్టుబడి ఉందను సత్యమును ఉద్ఘాటించుటకు లూకా అపొస్తలుల కార్యములలో చాలా జాగ్రత్తను వహించాడు. అపొస్తలుల కార్యములు 2:42లో ఆయన చెప్పినట్లుగా:

> వీరు [విశ్వాసులు] అపొస్తలుల బోధయందును ఎడతెగక యుండిరి (అపొస్తలుల కార్యములు 2:42).

క్రీస్తుకు నమ్మకముగా ఉండాలంటే మరియు రాజ్య విస్తరణ కొరకు మనము చేయు ప్రయత్నాలలో దేవుని ఆశీర్వాదం ఉండాలంటే, సంఘము క్రీస్తను మూలరాయి మీద మాత్రమే గాక, ఆదిమ సంఘము యొక్క అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద కట్టబడాలను విషయమును ఆయన పాఠకులు తెలుసుకోవాలని లూకా ఆశించాడు. అపొస్తలులు అధికారికముగా మరియు విశ్వసనీయంగా యేసు పనిని మరియు బోధనను అందించారు. కాబట్టి, ప్రతి యుగములోని క్రైస్తవులు అపొస్తలుల బోధనను ప్రకటించాలి, కాపాడాలి మరియు దాని ప్రకారం జీవించాలి.

క్రీస్తు సంఘము విషయంలో నేడు కూడా ఇది వాస్తవం. నేడు ఇది వాస్తవము అని చెప్పడానికి ఒక స్పష్టమైన మార్గము ఏమనగా క్రొత్త నిబంధన ప్రధమంగా అపొస్తలుల చేత వ్రాయబడింది. మరియు అపొస్తలుల కార్యములు వంటి అపొస్తలుల చేత వ్రాయబడని పుస్తకాలు, అపొస్తలుల ఆమోదమును పొందాయి. నేడు క్రీస్తు సంఘముగా, అపొస్తలుల బోధన యొక్క నిజమైన సంకలనమైన క్రొత్త నిబంధన రచనల మీద మన జీవితాలను మనము కట్టుచున్నాము.

అపొస్తలులు తమ బోధకు నమ్మకముగా ఉండుమని సూచించుట ద్వారా సంఘమును సిద్ధపరచారు అని ఇప్పటివరకు మనము చూశాము కాబట్టి, సంఘము నూతన ప్రదేశాలకు మరియు తరమువారికి వ్యాపించబడుతుండగా దానిని నడిపించుటకు మరియు సేవ చేయుటకు అధికారులను నియమించుటలో వారు సంఘమును ఏ విధంగా సిద్ధపరచారో పరిశీలించడానికి మనం సిద్ధంగా ఉన్నాము.

### అధికారులు

మనము ఇంతకుముందు చూచినట్లుగా, అపొస్తలులు భౌతిక మరియు తాత్కాలిక పరిమితులను ఎదుర్కొన్నారు, అవి వారి లక్ష్యాన్ని పూర్తి చేయకుండా నిరోధించాయి. సంఘములో మరింతమంది అధికారులను లేవనెత్తడం ఈ సమస్యకు కొంత పరిష్కారంగా ఉంది.

వివిధ క్రైస్తవ సాంప్రదాయాలు ఆదిమ సంఘములోని ప్రభుత్వమును మరియు అధికారమును వివిధ మార్గాలలో అర్థం చేసుకున్నాయని చెప్పడానికి ఇక్కడ కొంత సమయం కేటాయించాలి.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

సంఘములోని కొన్ని శాఖలు మూడు అధికారములను గుర్తిస్తాయి: అధ్యక్షుడు (బిషప్), పెద్ద మరియు పరిచారకుడు (డీకన్). మరికొందరు కేవలము రెండింటిని మాత్రమే గుర్తిస్తారు: పెద్ద మరియు పరిచారకుడు. ఇంకొందరు అపొస్తలుడు, మిషనరీ, సువార్తికుడు, మొదలగు అధికారములను చేర్చుతారు.

సరైన సంఘ ప్రభుత్వమును గూర్చిన ప్రశ్న ఈ పాఠము యొక్క పరిధికి మించినది, అయితే సంఘము దేవుని లక్ష్యాన్ని నిర్వర్తించగలదని నిర్ధారించడానికి అపొస్తలులు అదనపు సంఘ అధికారులను నియమించారు అనే సాధారణ విషయాన్ని ఇక్కడ ఉద్ఘాటించుదము.

వాస్తవానికి, అపొస్తలులు యెరూషలేముకు అనుసంధానంగా ఉన్న పరిచర్యలు తాము జరిగించలేమని వెంటనే గుర్తించారు గనుక అదనపు సంఘ అధికారులను వెంటనే నియమించారు. అపొస్తలుల కార్యములు 6లో దీనిని మనం స్పష్టముగా చూస్తాము, ఇక్కడ సంఘములోని సభ్యుల యొక్క అవసరతలను తీర్చడానికి అపొస్తలులు పరిచారకుడు అనే అధికారమును సృష్టించారు. ఈ సందర్భంలో, అనుదిన ఆహారం పంచుటకై బాధ్యత కలిగిన మనుష్యులను ఏర్పరచుమని అపొస్తలులు సంఘముకు ఆజ్ఞాపించారు.

అపొస్తలుల కార్యములు 6:3-6లో అపొస్తలులు దీనిని నిర్వహించిన తీరును చూడండి:

> [అపొస్తలులు చెప్పారు], "కాబట్టి సహోదరులారా, ఆత్మతోను జ్ఞానముతోను నిండుకొని మంచిపేరు పొందిన యేడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి. మేము వారిని ఈ పనికి నియమింతుము; అయితే మేము ప్రార్థనయందును వాక్యపరిచర్యయందును ఎడతెగక యుండుమని చెప్పిరి." ... [సంఘము] వారిని అపొస్తలులయెదుట నిలువబెట్టిరి; వీరు ప్రార్థనచేసి వారిమీద చేతులుంచిరి (అపొస్తలుల కార్యములు 6:3-6).

అపొస్తలులు సంఘము యొక్క స్థానిక సభ్యులను కాయుటకు మరియు నడిపించుటకు తరచూ కాపరులుగా పిలువబడే పెద్దలను నియమించారు. ఉదాహరణకు, పౌలు యొక్క మిషనరీ యాత్రలలో, అపొస్తలుడు సాధారణంగా క్రొత్తగా మారుమనస్సు పొందినవారిని సంఘములో చేర్చి, ఆయన విడిచి వెళ్లినప్పుడు బాధ్యత వహించే నాయకులను నియమించాడు.

అపొస్తలుల కార్యములు 14:23లో ఈ ఉదాహరణను మనము చూడవచ్చు, అక్కడ లూకా ఈ కథనము ఇస్తున్నాడు:

> మరియు ప్రతి సంఘములో వారికి పెద్దలను ఏర్పరచి, ఉపవాసముండి, ప్రార్థనచేసి, వారు నమ్మిన ప్రభువునకు వారిని అప్పగించిరి (అపొస్తలుల కార్యములు 14:23).

వాస్తవానికి, అపొస్తలులు సంఘములో పెద్దలను సిద్ధపరచాలనే ఉద్దేశముతో ఉన్నారు గనుక అపొస్తలులు అందుబాటులో ఉన్నప్పుడే వారితో పాటుగా సంఘమును నడిపించుమని వారిని ప్రోత్సహించారు. అపొస్తలుల కార్యములలో దీనిని గూర్చిన ఒక సుప్రసిద్ధ ఉదాహరణ అన్యజనులకు సంబంధించిన ప్రశ్నను పరిష్కరించడానికి సమావేశమైన యెరూషలేము సభ – అన్యజనులను సంఘము ఏ విధముగా చేర్చుకోవాలి అనే ప్రశ్న. ఈ సభకు అపొస్తలులు, పెద్దలు కలసి అధ్యక్షత

వహించారు. అపొస్తలుల కార్యములు 15లో, ఈ సంఘటన నమోదు చేయబడింది, కనీసం ఐదు సార్లు పెద్దలు మరియు అపొస్తలులు కలిపి నాయకులుగా ప్రస్తావించబడ్డారు.

అపొస్తలుల కార్యములు 15:1-2లో అధ్యాయము ఏ విధముగా ఆరంభమౌతుందో వినండి:

> కొందరు యూదయనుండి వచ్చి "మీరు మోషే నియమించిన ఆచారము చొప్పున సున్నతి పొందితేనే గాని రక్షణ పొందలేరని సహోదరులకు బోధించిరి." పౌలునకును బర్నబాకును వారితో విశేష వివాదమును తర్కమును కలిగినప్పుడు, ఈ అంశము విషయమై పౌలును బర్నబాయు తమలో మరి కొందరును యెరూషలేమునకు అపొస్తలుల యొద్దకును పెద్దలయొద్దకును వెళ్లవలెనని సహోదరులు నిశ్చయించిరి (అపొస్తలుల కార్యములు 15:1-2).

అపొస్తలులను మరియు పెద్దలను కలవడానికి పౌలు మరియు ఇంకొందరు పంపబడ్డారు. ఈ అధ్యాయములోనే ఇదే విధమైన మాటలను 4, 6, 22 మరియు 23లో మనము చూస్తాము.

అపొస్తలుల కార్యములందంతటా, మెస్సీయత్వ రాజ్యమను దేవుని పనిని కొనసాగించుటకు అపొస్తలులు అధికారులను పిలచారు. అపొస్తలుల కార్యములు 20లో ఎఫెసీ పెద్దలకు పౌలు ఇచ్చిన హెచ్చరికలో దీనిని మనం చూస్తాము. అపొస్తలుల కార్యములు 15 మరియు 21లో యెరూషలేము సంఘములో నాయకత్వము వహించిన యాకోబు వంటి పెద్దలు కలిగియుండిన ప్రాముఖ్యమైన పాత్రలో దీనిని మనం చూస్తాము.

తీతుకు 1:5లో అధికారులను నియమించుటను గూర్చి పౌలు వ్రాసిన విధమును వినండి:

> నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్నవాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించు నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని (తీతుకు 1:5).

లోపముగా విడిచిపెట్టిన వాటిని దిద్దుమని పౌలు యౌవన కాపరియైన తీతుకు ఆదేశించాడు. అనగా, అపొస్తలుడైన పౌలు ఆరంభించిన దానిని పెద్దయైన తీతు సంపూర్తి చేయాలి; దేవుని రాజ్య సువార్తను ప్రకటించే అపొస్తలుల పనిని ఆయన కొనసాగించాలి.

తమ నుండి పరిచర్య పనిని తీసుకొని కొనసాగించుటకు పౌలు మరియు ఇతర అపొస్తలులు ఈ అధికారులను నియమించారు. సమస్తము అపొస్తలులే చేయాలని దేవుడు ఉద్దేశించలేదు. అపొస్తలులు ఆయన సంఘమును స్థాపించాలని ఉద్దేశించాడు. అపొస్తలుల నుండి సంఘ నాయకత్వమును పొందుకొనేవారికి, అపొస్తలులు వేసిన పునాది మీద కట్టడము కొనసాగించేవారికి, అపొస్తలులు వెళ్లని ప్రదేశాలలో దేవుని రాజ్యమును విస్తరింపజేసే వారికి శిక్షణ ఇవ్వాలని కూడా ఉద్దేశించాడు.

అపొస్తలులు సంఘముకు యేసు బోధన మరియు పనిని గూర్చి బోధించి క్రీస్తు పనిని నెరవేర్చుటకు అదనపు అధికారములను నియమించారు అని ఇప్పటివరకు మనము పరిశీలన చేశాము. ఈ సమయములో, సంఘము ముందుకు సాగుతుండగా అది అనివార్యంగా ఎదుర్కొనే శ్రమల విషయంలో అపొస్తలులు సంఘమును సిద్ధపరచిన విధానమును చూద్దాము.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

## శ్రమలు

అపొస్తలుల పని కష్టము, ప్రమాదము మరియు హింసతో నిండినది అని లూకా వివరించాడు. వారు తరచుగా పట్టబడి కొట్టబడ్డారు. అపొస్తలుడైన యాకోబును రాజైన హేరోదు చంపాడు కూడా. మరియు అపొస్తలుల జీవితాలలో వాస్తవముగా జరిగినది ఇతర క్రైస్తవుల జీవితములలో కూడా జరుగుతుందని వారికి తెలుసు.

ఒక విశేషమైన సందర్భములో, లుస్త్ర అను పట్టణములో అవిశ్వాసులైన కోపోద్రేకులు పౌలును రాళ్లతో కొట్టి చనిపోతాడనుకొని పట్టణము వెలుపల వేశారు. మరునాడు, అతడు దెర్బేకు వెళ్లిపోయాడు. అయితే వెంటనే, విశ్వాసులను బలపరచాలని లుస్త్రకు మరియు ఇతర పట్టణాలకు తిరిగివచ్చాడు.

పౌలు ప్రాణమును తీయజూచుటకు ప్రణాళిక వేసిన ఈ తరుణంలో అపొస్తలుల కార్యములు 14:21-22లో లూకా ఈ మాటలు నమోదు చేశాడు.

> [పౌలు మరియు బర్నబా] లుస్త్రకును ఈకొనియకును అంతియొకయకును తిరిగివచ్చి శిష్యుల మనస్సులను దృఢపరచి విశ్వాసమందు నిలుకడగా ఉండవలెననియు, “అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు” వారిని హెచ్చరించిరి (అపొస్తలుల కార్యములు 14:21-22).

సంఘము అనేక కష్టాలను మరియు హింసలను ఎదుర్కొనే విషయమును అర్థం చేసుకోవాలని అపొస్తలులు ఆశించారు. విశ్వాసము బట్టి కొందరు చంపబడతారు కూడా. అయితే రాజ్య లక్ష్యము విలువైనది. కాబట్టి, ఇందుమూలముగానే సంఘము క్రీస్తుకు నమ్మకముగా ఉండాల్సిన అవసరత ఉంది.

శ్రమల కొరకు అపొస్తలులు సంఘమును సిద్ధపరచిన విధానం ఎఫెసు సంఘ పెద్దలకు పౌలు ఇచ్చిన ఉపదేశములో కూడా మనం చూడవచ్చు. అపొస్తలుల కార్యములు 20లో, బహుశా ఆయన వారిని మరల చూడనేమో అని పౌలు చెప్పాడు. యెరూషలేము వెళ్లుచున్నాను, బహుశా అక్కడ పట్టబడి చంపబడతాను అని ఆయన చెప్పాడు. తన జీవితములో ఇటువంటి భయంకరమైన దృక్పథం ఉన్న తరుణంలో, శ్రమల కొరకు సిద్ధముగా ఉండుమని ఎఫెసీ సంఘముకు పౌలు హెచ్చరికలు మరియు ఉపదేశము ఇచ్చాడు.

అపొస్తలుల కార్యములు 20:28-31లో, ఆయన ఎఫెసీ పెద్దలతో ఈ మాటలు మాట్లాడాడు:

> దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తుమందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి. నేను వెళ్లిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించునని నాకు తెలియును; వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమవెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు. కావున ... మెలకువగా ఉండుడి! (అపొస్తలుల కార్యములు 20:28-31)

అనేకమంది అపొస్తలులు సంఘముకు వ్రాసిన పత్రికలలో ఇలాటి విషయాలు వ్రాశారు. సంఘములు విశ్వాసమునకు శత్రువులుగా ఉన్న వారి విషయంలో జాగ్రత్త వహించి, లేఖనములు మరియు వాటి బోధనల మీద ఆధారపడి క్రీస్తుకు నమ్మకముగా ఉండాలని పేతురు, యోహాను మరియు పౌలు ఉపదేశించారు.

వీటన్నిటిలో, సంఘాలను నిరుత్సాహపరచకుండ, శ్రమలలో క్రీస్తుకు నమ్మకముగా ఉండుటకు, పరిశుద్ధాత్ముని యొక్క వరములు మరియు కృప మీద ఆధారపడుటకు, మరియు దేవుని పనిని కొనసాగించుటకు సంఘాలను సిద్ధపరచడమే అపొస్తలుల ఉద్దేశమై ఉంది.

సంఘమును అపొస్తలుల యొక్క సాక్ష్యము మరియు బోధన మీద కట్టుట ద్వారా, సంఘములో అధికారులను నియమించుట ద్వారా, శ్రమలను ఎదుర్కొనుటకు సంఘమును సిద్ధపరచుట ద్వారా, మరియు ఇతర మార్గాల ద్వారా, సంఘము ప్రతి స్థలములోను మరియు ప్రతి యుగములోను దేవుని రాజ్య విస్తరణ పనిని కొనసాగిస్తుందని అపొస్తలులు నిర్ధారించారు.

## ముగింపు

ఈ పాఠంలో అపొస్తలుల కార్యములంతటిలో అమర్చబడిన మూడు ముఖ్య అంశాలను మనము అన్వేషించాము. పరిశుద్ధాత్ముని యొక్క కార్యములు మరియు వరములను చూశాము. క్రీస్తు యొక్క ప్రత్యేక అధికారిక సాక్షులుగా అపొస్తలుల ప్రాముఖ్యతను చూశాము. మరియు సంఘమును స్థాపించుట ద్వారా అపొస్తలులు తమకు ఇవ్వబడిన బాధ్యతను ఏ విధముగా నేరవేర్చారో చూశాము.

అపొస్తలుల కార్యములు చరిత్ర మరియు వేదాంతమును గూర్చిన గొప్ప రచనగా ఉంది. లూకా థెయొఫిలాకు మరియు ఆదిమ సంఘముకు వ్రాసినప్పుడు, వారు పరిశుద్ధాత్మ శక్తితో భూదిగంతముల వరకు సాక్షులుగా ఉండుట ద్వారా దేవుని రాజ్య సువార్తను వ్యాపింపజేయుటలోని ప్రాముఖ్యతను ఆయన ఉద్ఘాటించాడు. ఈ పాఠములను నేటి మన జీవితాలలో అనువర్తించుకొనుచుండగా, దేవుని రాజ్యముకు మన జీవితాలను కూడా ప్రతిష్ఠించుకొని, ఆయన శాశ్వత రాజ్యమును సంపూర్ణం చేయడానికి క్రీస్తు రాబోవు దినము కొరకు మనందరము వేచియుండాలి.



వీడియోలు, అధ్యయనమార్గదర్శిలు,మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.